దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 110 | ది.4-7-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# అమరావతి ప్రజారాజధాని...ఉపాధి కల్పన, సంపద సృష్టి..పేదరిక నిర్మూలనకు కేంద్రం

## రాజధాని అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం

- అమరావతి విధ్వంసం జగన్ తెలుగుజాతికి చేసిన ద్రోహం.
- విధ్వంస పాలనకు జగన్ ఒక కేస్ స్టడీ
- తెలంగాణకు హైదరాబాద్ లాగా...ఏపీకి అమరావతి సంపద కేంద్రం అయ్యేది
- ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేరుస్తాం...రాజధానిని పునర్నిర్మిస్తాం
- అమరావతిపై నమ్మకాన్ని మళ్లీ నిలబెడతాం..కేంద్ర సాయంతో ముందుకు సాగుతాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




**గుంటూరు,జూలై 3 (వార్తాప్రభ) :** అమరావతి రాజధానిని విధ్వంసం చేసి తెలుగుజాతికి జగన్ తీరని అన్యాయం చేశారు. దేశ చరిత్రలో జగన్ లాంటి వ్యక్తిత్వం ఉన్న వారు తప్ప ఇంకెవరూ రాజధాని మార్పు నిర్ణయాన్ని తీసుకోరు. విధ్వంసానికి జగన్ ఒక కేస్ స్టడీ. మాకు రాజధాని లేదు అని చెప్పుకునేంత పాపం రాష్ట్ర ప్రజలు ఏం చేశారు.? రాష్ట్రంలో పుష్కలంగా వనరులు ఉన్నాయి. తెలివి తేటలు గల మానవ వనరులు ఉన్నాయి. పెట్టుబడుల కోసం ప్రపంచం వ్యాప్తంగా ఇక్కడికి వచ్చే అవకాశం ఉంది. అలాంటి రాష్ట్రాన్ని ఐదేళ్ల పాటు విధ్వంసంతో నాశనం చేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండి పడ్డారు. వెలగపూడి సచివాలయంలో రాజధాని అమరావతిపై బుధవారం శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.

**రాష్ట్ర నడిబొడ్డున అమరావతి రాజధాని..** "రాష్ట్ర విభజన జరుగుతుందని, ఇక్కడ రాజధాని కట్టాల్సి వస్తుందని ఎవరూ అనుకోలేదు. రాజధానికి ఏ పేరు పెడితే బాగుంటుదని ఆలోచిస్తున్నప్పుడు రామోజీరావు ఎంతో పరిశీలన చేశాక చరిత్ర సృష్టిస్తుందని అమరావతి పేరును సూచించారు. దానికి రాష్ట్ర ప్రజలంతా కూడా హర్షం వ్యక్తం చేశారు. రాజధాని శంకుస్థాపనకు ప్రతి గ్రామం నుండి నీరు, మట్టి తెచ్చాం. దేశంలోని అన్ని పవిత్రమైన ప్రదేశాల నుండి నీరు, మట్టిని కూడా తీసుకొచ్చాం. కొంతమంది అమరావతే రాజధానిగా ఎందుకు ఉండాలని అడుగుతున్నారు...కుప్పం వారికైనా...ఇచ్ఛాపురం వారికైనా సమదూరంగా అమరావతి ఉంటుంది. బుద్ధి ఉన్న ఏ వ్యక్తీ అమరావతి రాజధానిని వ్యతిరేకించరు. రాజధానికి రెండు వైపులా 12 చొప్పున పార్లమెంట్ లు ఉన్నాయి. విభజన అనంతరం శివరామృష్ణ కమిటి రాష్ట్రంలో పర్యటిస్తే...కృష్ణా, గుంటూరు లేదా ఆ రెండు జిల్లాల మధ్య రాజధాని ఉండాలని ఎక్కువ మంది తమ అభిప్రాయాలను చెప్పారు. అప్పటికే రూ.15 వేల కోట్లు ఆర్థిక లోటు ఉంది. సైబరాబాద్ నిర్మాణ అనుభవంతో అమరావతిని నిర్మించాలని ఆలోచించాం. హైదరాబాద్ కు నాడు సరిగా కరెంట్, నీళు లేవు...రానురాను అన్నీ కలిసొచ్చాయి. ఎంతో మంది ప్రయత్నించినా వీలుపడని కృష్ణా జలాలను హైదరాబాద్ కు తీసుకొచ్చాం. 14 రోజుల పాటు అమెరికాలో తిరిగి ఐటీ గురించి వివరించి పరిశ్రమలు తీసుకొచ్చాం. పెద్దపెద్ద ఇంజనీరింగ్ కాలేజీలు తీసుకొచ్చాం. నా హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, ఎయిర్ పోర్టులకు భూములు ఇచ్చిన వారు సంతృప్తిగా ఉండేలా చేశా. అమరావతికి ల్యాండ్ పూలింగ్ సాధ్యమవుతుందా అని అనుమానపడ్డాం. కానీ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 34,400 ఎకరాలను రైతులు ముందుకొచ్చి ఇచ్చారు. పదేళ్ల పాటు రైతులకు కౌలు ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ కూలీలకు నెలకు రూ.2,500 పెన్షన్ అందించాం...ఈ నెల 1వ తేదీ-నే దాన్ని రూ.5000కు పెంచి అందించాం. రాష్ట్ర భవిష్యత్తును ఆకాంక్షించే ఎవరైనా సరే అమరావతిని రాజధానిగా ఒప్పుకోవాల్సిందే." అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఉద్యోగ కల్పనకు నిలయంగా రాజధాని రూపకల్పన..** "రోడ్లు, ఇతర నిర్మాణాలకు 27,885, రిటర్నబుల్ ప్లాట్ల కింద 11,826, ఇతర అవసరాలకు 14,037 ఎకరాలు పోను ప్రభుత్వం వద్ద 8,274 ఎకరాలు ఉంటుంది. ప్రభుత్వం వద్దనున్న భూమిని విక్రయించి కూడా రాజధాని నిర్మాణం చేయొచ్చని ఆలోచించాం. కేంద్ర ప్రభుత్వం కేపిటెల్ గెయిన్ మినహాయింపు ఇచ్చింది. రూ.2,500 కోట్లు ఇవ్వడానికి కేంద్రం ఒప్పుకుని రూ.1500 కోట్లు కూడా అందించింది. రాష్ట్రం నడిమధ్యలో రాజధాని ఉండాలని నాడు అసెంబ్లీలో జగన్ అన్నారు. నేను ఇల్లు కట్టుకున్నా...మీరు కట్టుకోలేదు అని నన్ను అన్నారు. కానీ తర్వాత ఏం నిర్ణయాలు తీసుకుని ఎలా మాటలు మార్చారో అంతా చూశాం. రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకుతో పాటు ఏఐఐబీ, జెఐసీఏ వంటి సంస్థలు ఆర్థిక తోడ్పాటుకు ముందుకు వచ్చాయి. సింగపూర్ తో ఎంఓయూ కుదుర్చుకున్నాం. మొదట సీఆర్డీయే మాస్టర్ ప్లాన్, తర్వాత రాజధాని మాస్టర్ ప్లాన్ ను సింగపూర్ అందించింది. నవ నగరాలకు రూపకల్పన చేసి మాస్టర్ ప్లాన్ అందించారు. దేశంలోనే స్మార్ట్ సిటీగా, ప్రపంచ స్థాయి నగరంగా ఆర్థిక రాజధానిగా అమరావతి విజన్ రూపొందించాం. పరిశ్రమలతో పాటు ఉద్యోగాల కల్పన కేంద్రంగా నిర్ణయించాం. నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా ఉండాలని రూపొందించాం. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ తో పాటు అన్ని విభాగాలు ఒక చోట ఉండాలని మాస్టర్ ప్లాన్ లో నిర్ణయించాం. ఇందులో పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇచ్చాం. ఏ సిటీకి కి.మీ మే-ర నదుల అవకాశం లేదు...కానీ అమరావతికి ఉంది. రెండు నదులను అనుసంధానం చేసే కాన్సెప్ట్ తో రూపకల్పన చేశాం. రూ.51,687 కోట్లతో రాజధానులకు అంచనా వేసి రూ.41,170 కోట్లకు టెండర్లు పిలిచాం. అప్పటికి జరిగిన నిర్మాణాలకు గాను రూ.4,318 కోట్లు బిల్లులు చెల్లించాం...రూ.1,268 కోట్లు ఇప్పటికీ పెండింగులో ఉన్నాయని సీఎం చంద్రబాబు వివరించారు.

# ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ... ప్రతి సమస్యను ఆసాంతం వింటూ...

- పిఠాపురంలో క్షేత్ర స్థాయి పర్యటనలకు శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్
- ప్రతి గ్రామంలో పర్యటిస్తా.. ప్రతి సమస్య పరిష్కరిస్తానని హామీ





(సుకుమార్)

**కాకినాడ,జూలై 3 (వార్తాప్రభ) :** ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పర్యటనలకు బుధవారం శ్రీకారం చుట్టారు. ప్రత్యక్షంగా నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉప్పాడ తీర ప్రాంత సమస్యను తెలుసుకునేందుకు అధికారులతో కలిసి వెళ్తూ మార్గమధ్యంలో గ్రామ గ్రామాన ప్రజలతో మమేకం అయ్యారు. వారు చెప్పిన సమస్యలు విన్నారు. వినతులు స్వీకరించారు. త్వరలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామంలో పర్యటించి ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిన్న మొన్నటి వరకు తనకు కేటాయించిన శాఖల పని తీరుపై ఉన్నత స్థాయి అధికారులతో వరుస సమీక్షల్లో అధ్యయనం చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు క్షేత్ర స్థాయి పరిశీలన మొదలుపెట్టారు. తనకు కేటాయించిన గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాశాఖ పరిధిలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, తాగు నీటి శుద్ధి ప్లాంటుల పని తీరుని స్వయంగా పరిశీంచారు. ఉప్పాడ తీరానికి పవన్ కళ్యాణ్ వస్తున్నారన్న వార్త తెలియడంతో పిఠాపురం ఉప్పాడ మధ్య ఆయన్ని కలిసేందుకు, తమ సమస్యలు చెప్పుకొనేందుకు ప్రజలు రహదారుల వెంట బారులు తీరారు. పవన్ కళ్యాణ్ మార్గమధ్యంలో తన కోసం వేచి ఉన్న ప్రతి ఒక్కరి దగ్గర వాహనాన్ని ఆపి వారి వద్దకు వెళ్లి మరీ పలకరించారు. ప్రజలు తమ గ్రామాల్లో సమస్యలు చెప్పుకోగా వాటిని ఆసాంతం విని, వాటి పరిష్కారానికి భరోసా ఇచ్చారు. త్వరలో పిఠాపురం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిఠాపురం, నవ కండ్రవాడ, వాకతిప్ప, యు.కొత్తపల్లి తదితర గ్రామాల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. శాసనసభ్యుడిగా గెలిచిన పవన్ కళ్యాణ్ ని అభినందించేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ధన్యవాదాలు తెలిపారు. వాకతిప్ప ఎస్సీ కాలనీ వాసులు తమ కాలనీ సందర్శించాలని కోరగా కాలనీలోనికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. తమ కాలనీకి తాగునీటి సమస్య ఉందని, నీరు కొనుక్కుని తాగాల్సి వస్తుందని అక్కడ నివసిస్తున్న ప్రజలు పవన్ కళ్యాణ్ ఎదుట వాపోయారు.

**నాగులాపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పరిశీలన..** ఇక తన పరిధిలోని శాఖల క్షేత్ర స్థాయి పనితీరుపై అధ్యయనంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గం, నాగులాపల్లి వద్ద సూరప్ప చెరువు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పవన్ కళ్యాణ్ పరిశీలించారు. 100 శాతం ప్రతి ఇంటికీ తాగునీరు అందించే లక్ష్యం దిశగా కార్యచరణలో భాగంగా ఆ స్టోరేజ్ ట్యాంకును సందర్శించారు. నాబార్డు నిధులతో 22 ఎకరాల్లో ఉన్న ఈ ట్యాంకు, తాగునీటి శుద్ధి ప్లాంటు ద్వారా యు.కొత్తపల్లి మండల పరిధిలోని 54 గ్రామాలకు శుద్ధి చేసిన నీరు అందిస్తున్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు, తాగు నీటిని శుభ్రపరిచే విధానం, శుద్ధి చేసిన నీటిని నిల్వ ఉంచే ట్యాంకు, నీటి స్వచ్ఛత పరీక్షలు జరిపే పరిశోధనా కేంద్రాలను పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంఛార్జ్ ఎస్.ఈ. ఎన్.వి.వి. సత్యనారాయణ ట్యాంకు విస్తరణ అవసరాన్ని పవన్ కళ్యాణ్ కి తెలిపారు. పెరిగిన నీటి అవసరాలకు తగ్గట్టు ట్యాంకు విస్తరణకు రూ. 12 కోట్ల మేర నిధులు అవసరం అవుతాయని, సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. జల్ జీవన్ మిషన్ నిధుల గురించి ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. కొండెవరం గ్రామ పరిసరాల్లో ఓ బాలుడు జనసేన జెండా ఊపుతూ అభివాదం చేస్తుంటే – కాన్వాయ్ నిలిపి ఆ బాలుడిని పలకరించారు. కాన్వాయ్ నిలిపి చిన్నారిని పలకరించడం గ్రామస్తులను అబ్బురపరచింది.

# 100 రోజుల కార్యాచరణ కింద 3నెలల్లో 1.28 లక్షల గృహాలను పూర్తి చేయాలని లక్ష్యం

- వచ్చే మార్చి నాటికి నిర్మాణంలో ఉన్న8.02 లక్షల గృహాలను పూర్తి చేస్తాం
- నిర్మాణ దశలో ఉన్న 6.08 లక్షల ఇళ్ళ స్టేజ్ కన్వర్షన్కు నిర్ణయం
- లే అవుట్ల అభివృద్ధికి ఫ్లై యాష్ వినియోగించేందుకు చర్యలు
- ప్రతినెలా గృహ నిర్మాణ పథకాలపై అధికారులతో సమీక్ష
- రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి కె.పార్ధ సారధి



**అమరావతి,జూలై 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద వచ్చే మూడు మాసాల్లో లక్షా 28వేల గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖామాత్యులు కె.పార్ధ సారధి వెల్లడించారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖపై అన్ని జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎస్ఇ,ఇఇలు ఆశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. అనంతరం రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎన్.చంద్రబాబు నాయుడు అన్ని ప్రభుత్వ శాఖలు 100 రోజుల కార్యాచరణను రూపొందించు కోవాలన్న ఆదేశాలకు అనుగుణంగా గృహ నిర్మాణ శాఖకు సంబం ధించి 100 రోజుల కార్యాచరణ కింద రానున్న మూడు మాసాల్లో 1.28 లక్షల గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు పునరుద్ఘాటించారు. ఇందుకు గాను 2వేల 520 కోట్ల రూ.లన ఖర్చు చేయనున్నట్టు మంత్రి పార్ధసారధి తెలిపారు. అంతేగాక రాష్ట్రంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న 8.02 లక్షల గృహాలను వచ్చే మార్చి నెలాఖరుకు నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు మంత్రి పార్ధసారధి చెప్పారు. అదే విధంగా నిర్మాణ దశలో ఉన్న 6.08 లక్షల గృహాల స్టేజ్ కన్వర్షన్ చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. గృహ నిర్మాణాలు జరిగే లేఅవుట్ల అభివృద్ధికి సంబంధించి విశాఖపట్నం, విజయవాడ,నెల్లూరు,రాయలసీమల్లోని థర్మల్ పవర్ స్టేషన్ల నుండి వచ్చే ఫ్లై యాష్ వినియోగించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి పార్ధసారధి పేర్కొన్నారు. అదే విధంగా ఆప్షన్-3 కింద నిర్మాణంలో ఉన్న గృహాలకు సంబంధించిన సమస్యలపై ముఖ్యమంత్రి వర్యులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వివరించారు. రాష్ట్రంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను వేగవంతంగా పూర్తి చెయ్యటానికి అధికారులందరూ కృషి చెయ్యాలని ఆదేశించామని మంత్రి పార్ధ సారధి చెప్పారు. గృహ నిర్మాణాలకు సంబంధించి ఈనెలాఖరు లోగా రీకన్సిలేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. అంతేగాక ఇకమీదట ప్రతి నెలా గృహ నిర్మాణాల ప్రగతిని అధికారులతో సమీక్షించడం జరుగుతుందని అన్నారు.

**రాష్ట్రంలోని పేదలందరికీ సొంతిటి కలన సాకారం చేస్తాం...** అంతకు ముందు రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో జరిగిన గృహ నిర్మాణశాఖ సమీక్షలో గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పార్ధసారధి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని ఆదిశగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉందని కావున గృహ నిర్మాణాలను వేగవతంగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా 2015 లో ప్రారంభమైన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,(అర్బన్) పథకం క్రింద జిల్లాల్లో గృహ నిర్మాణాల ప్రగతిని,రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్మాణాల వంద రోజుల ప్రణాళికపై నియోజక వర్గాల వారీగా మంత్రి సమీక్షించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి లబ్దిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలని కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖలో ఉన్న ఖాళీలను ప్రస్తావిస్తూ పదోన్నతుల ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని,క్రింది స్థాయి ఖాళీలను జిల్లాల నుంచి లేదా డిప్యుటేషన్ ద్వారా భర్తీ చేయాలని ఉన్నతాధికారులకు సూచించారు. గృహ నిర్మాణ పథకాల అమలుకు సిబ్బంది కొరత లేకుండా చూడాలని మంత్రి పార్ధ సారధి అధికారులకు స్పష్టం చేశారు. ఈసమావేశంలో ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్,ప్రత్యేక కార్యదర్శి మైదీన్ దివాన్,ఎండి గిరీషా,పిడిలు,ఎస్ఇలు,ఇఇలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఉచితంగా ఇసుక

- మూడు మాసాల్లో ఉచిత ఇసుక పాలసీని రూపొందిస్తాం
- నిర్మాణ రంగాన్ని పునరుద్ధరిస్తాం...అందరికీ ఉపాధికల్పిస్తాం
- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర




**అమరావతి,జూలై 3 (వార్తాప్రభ) :** రానున్న మూడు మాసాల్లో ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చి ఉచితంగా ఇసుకను అందరికీ అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంధ్ర పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమల్లోకి తేవడం ద్వారా నిర్మాణ రంగాన్ని పునరుద్ధరించి, ఆ రంగంపై ఆధారపడిన కార్మికులు అందరికీ పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలనే ధృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు. ఇందుకై రానున్న మూడు మాసాల్లో మార్గదర్శకాలను రూపొందించి పటిష్టమైన ఉచిత ఇసుక విధానాన్ని రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం అనుసరించిన ఇసుక విధానం వల్ల రాష్ట్రంలో నిర్మాణ రంగమంతా కుదేలు అయిందని, ఆ రంగంపై ఆధారపడ్డ 40 రంగాలకు చెందిన కార్మికులు రోడ్డున పడటం జరిగిందన్నారు. ప్రైవేటు ఏజన్సీలకు గత ప్రభుత్వం ఇసుకను అమ్ముకోవడం ద్వారా ఆధాయాన్ని సమకూర్చుకునే అంశంపైనే దృష్టి సారించడం వల్ల కోట్లాది మంది కార్మికులు ఎంతగానో నష్టపోయారన్నారు. అటు వంటి పరిస్థితులు రాష్ట్రంలో పునరావృతం కాకుండా ఉచితంగా ఇసుకను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి నిరంతరాయంగా నిర్మాణ రంగం కొనసాగేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన ఇసుక విధానాన్ని నిలుపుదల చేయడంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం అవ్వడం వల్ల సెప్టెంబరు లోపు రీచ్ ల నుండి ఇసుక త్రవ్వకాలకు వీలుండదన్నారు. రానున్న పది పదిహేను రోజుల్లోపు రాష్ట్రంలో అధికారికంగా, అనధికారికంగా ఉన్న ఇసుక స్టాక్ పాయింట్లను గుర్తించి వాటిల్లో అందుబాటులో ఉన్న ఇసుకను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. రానున్న మూడు మాసాల పాటు దాదాపు కోటి టన్నుల ఇసుక అవసరం అవుతుందని అంచనావేయడం జరిగిందన్నారు. స్టాక్ పాయింట్ల నుండి ఇసుక రవాణా చేసే వాహనాల చార్జీలను కూడా నియంత్రించి అతి తక్కువ చార్జీలకే ఇసుక రవాణా అయ్యే విధంగా, ఇసుక బ్లాక్ మార్కెటింగ్ కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మంత్రి పొంగులేటి.. లుంగీ కట్టి పొలాల్లో తిరుగుతూ




**ఖమ్మం,జూలై 3 (వార్తాప్రభ) :** ఉరుకుల పరుగుల జీవితం, నిత్యం ఎక్కడో ఓ మారుమూల గ్రామంలో సమావేశాలు. ఇక సెక్రటేరియట్‌కు వెళితే సంబంధిత శాఖపై అధికారులతో సమీక్షలు రాష్ట్ర మంత్రులు క్షణం తీరిక లేకుండా గుడుపుతున్నారు. అయితే, ఆ బాధ్యతల నుంచి కాస్త చిల్ అయ్యేందుకు మంత్రులు దైవ దర్శనాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరు అవుతుంటారు. కానీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రూటు మాత్రం సపరేటు. బుధవారం ఉదయం ఆయన ఖమ్మం జిల్లా కల్లూరు మండలం, నారాయణపురం గ్రామంలో ఉన్న తన వ్యవసాయ క్షేత్రంలో కాస్త చిల్ అయ్యారు. ఏకంగా లుంగీ కట్టి తన వ్యవసాయ క్షేత్రంలో కలియ తిరిగారు. ఈ క్రమంలోనే తన పక్క పొలంలో ఉన్న రైతులతో మాట్లాడి వారి కష్ట సుఖాలను తెలుసుకున్నారు. మహిళలతోనూ సరదాగా ముచ్చటించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి ఎలా ఉందనే విషయంపై ఆరా తీశారు. అయితే, అందుకు సంబంధించిన ఫొటోలను మంత్రి స్వయంగా ట్విట్టర్‌లో షేర్ చేయగా ప్రస్తుతం అవి కాస్త నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

In The Court of The
Honble XII Addl District
Judge at Vijayawada
O.S.No.174 of 2011
Between :
**Burramukku sumati @ Lakshmi and - 2-Others**
**-----Plaintiffs**
And
**Burramukku Sankara Reddy (died) and - 11- Others**
**-----Defendants**
Defendants No.9&12
(9) Guntaka Anjamma, W/o Late Guntaka Seshi Reddy, R/o D.No.7-110, Nunna (V), Vijayawada Rural (M), Krishna Dist - 521212
(12) Burramukku Sambi Reddy, Alleged S/o Burramukku Venkata Reddy, R/o D.No. 3-256, Tadepalli (V&M), Guntur Dist - 522510
పై నెంబరు దావాను వాదులు సదరు ప్రతివాదులు నెం.1to12లపై Partition నిమిత్తము దాఖలు చేసియున్నాందున అందలో 9, 12 ప్రతి వాదులకు దావా సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయు నిమిత్తము పైన సూచించిన కోర్టు వారు ది.8-7-2024 తేదికి వాయిదా వేసి యున్నారు. కావున సదరు 9 మరియు 12 ప్రతివాదులు ది.8-7-2024వ తేదిన పైన సూచించిన కోర్టు వారు ఎదుట ఉ.10:30నిIIలకు స్వయముగా కాని న్యాయవాది ద్వారా కాని హాజరై తమకు గల అక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)**
**వాయిదా : 08/07/2024**
**ఇట్లు**
**ANNAPUREDDY SYAM SUNDAR REDDY**
ADVOCATE
Flat No. 108, Siddhrtha Apartment, D.No.24-3-47,
Beside INOX Theater, Andhra Ratna Rd., Gandhinagar, VJA-3

**IN THE COURT OF II ADDL. SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA**
**Debtor I.P No: 87 / 2023**
Between :-
కట్టా శశి కుమారి ..... పిటీషనర్
మరియు
లింగపల్లి రజినీ మరియు 5మంది ఇతరులు
........రెస్పాండెంట్స్
ఆర్-4. ముద్రబోయిన వెంకట లక్ష్మి, భర్త శివప్రసాద్ హిందు, వయస్సు 36సంII, నివాసం: డోర్ నెం: 10-3-43, అర్జున వీధి, మల్లిఖార్జునపేట, విజయవాడ-1
...... 4వ రెస్పాండెంట్
పై నెంబరు డెబిటార్ దివాలా పిటీషన్‌ను, పిటీషనర్ పై కోర్టులో ఫైల్ చేయగా దానిలో రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా 4వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.25-07-2024న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గంII 10.30నిIIలకు 4వ, రెస్పాండెంట్ పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల అక్షేపణలు తెలుపుకొన వలెను.లేనియెడల మీ వరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 25-07-2024
ఇట్లు:-
ఐ.ప్రణవ ప్రకాష్,న్యాయవాది,
కస్పావారి వీధి, గవర్నరు పేట
విజయవాడ-2. ఫోన్:9246478897
Vijayawada,
Date:2-07-2024.

## వార్తాప్రభ - పంచాంగం

**గురువారము 4-7-2024**

1946 క్రోధి
శ్రీ క్రోధి నామ సంవత్సరం
ఉత్తరాయణం
జ్యేష్ఠ మాసం
కృష్ణ పక్షము, గ్రీష్మ ఋతువు

**గురువారము, జూలై 4, 2024**

**రాహుకాలం** - 13:59 నుండి 15:38 వరకు
**యమగండం** - 05:47 నుండి 07:25 వరకు
**అమృత ఘడియలు** - 19:11 నుండి 20:46 వరకు
**దుర్ముహూర్తం** - 09:58 నుండి 10:50 వరకు
**తిథి** - త్రయోదశి 05:54 వరకు, చతుర్దశి 04:58 వరకు
**నక్షత్రం** - మృగశిర 03:54 వరకు

వార్తాప్రభ తెలుగు దినపత్రిక
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం ● అద్దెకు ● కంప్యూటర్ ● ఫర్నీచర్స్ ● స్థలం ● ఆటోమొబైల్స్ ● కావలెను ● సర్వీసు

## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ప్రతి పనిలోనూ ఒకదాని తర్వాత ఒకటి విజయం సాధిస్తారు. ఈ కారణంగా మీ ఉత్సాహం పెరుగుతుంది అయితే సాయంత్రం మీ ఆరోగ్యంలో కొంత క్షీణత ఉండొచ్చు. కాబట్టి మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పెండింగ్ పనులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే మీకు వేరే పరిష్కారం ఉండదు. ఈరోజు మీరు సోమరితనాన్ని వదులుకోవాల్సి వస్తుంది. మీ సామాజిక స్థితి, ప్రతిష్ట పెరుగుతుంది.

**మిథున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ పిల్లల కెరీర్ కోసం ప్రత్యేక ప్రయత్నాలు చేయాలి. విదేశీ సంబంధిత వ్యాపారం చేసే వారు ఈరోజు విదేశాలకు వెళ్లవలసి రావొచ్చు. మీ కోసం కొంత సమయం కేటాయించాలని ఆలోచిస్తారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొన్ని విషయాల్లో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీకు ఏదైనా చట్టపరమైన సమస్య ఉంటే, అది ఈరోజు మళ్లీ తిరిగి ప్రారంభం కావొచ్చు. ఇది మీకు సమస్యలను కలిగిస్తుంది. ఈరోజు నిధుల కొరత ఉంటుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబంతో కలిసి ఎక్కడికైనా వెళ్లాలని ప్లాన్ చేసుకోవచ్చు. ఇది మీ కుటుంబ సభ్యులను సంతోషపరుస్తుంది. అయితే దీని కోసం మీరు ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. సమాజంలో మీ కీర్తి, ప్రతిష్టలు పెరుగుతాయి.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ ఇంటికి కొన్ని కొత్త ముఖ్యమైన వస్తువులు తీసుకురావొచ్చు. దీని కోసం మీరు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈరోజు రానే వచ్చింది. ఈరోజు మీ ఆర్థిక పరిస్థితిని చూస్తే, మీ భవిష్యత్తు గురించి చాలా ఆందోళన చెందుతారు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మిశ్రమ ఫలితాలొస్తాయి. అయితే ఈరోజు మీరు ఏ విషయంలోనూ చిక్కుకోకూడదు. లేకుంటే మీ ఆలోచనల్లోకి రావొచ్చు. అది మీ సమస్యలను కలిగించొచ్చు. ఈరోజు మీ తల్లితో విభేదాలు ఉండొచ్చు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సామాజిక, రాజకీయ రంగాలలో పనిచేసే వారికి మంచిగా ఉంటుంది. ఈరోజు మీకు కుటుంబ వ్యాపారం కోసం ఒకరి సలహా అవసరం. కానీ అనుభవజ్ఞుడైన వ్యక్తి నుండి మాత్రమే సలహా తీసుకోవాలి.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవాలి. మీ కుటుంబసభ్యులు సంతోషంగా ఉంటారు. అందుకే చిన్నపిల్లలు ఈరోజు మీకు ఏదైనా అభ్యర్థన చేయొచ్చు. మీ కొడుకు లేదా కుమార్తె వివాహానికి సంబంధించిన ఏదైనా సమస్య ఈరోజు మళ్లీ తలెత్తొచ్చు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఇంట్లో రోజువారీ అవసరాలకు కొన్ని వస్తువులను కొనుగోళ్లు చేయొచ్చు. ఇది మీ జేబుపై భారాన్ని పెంచుతుంది. ఉద్యోగ రంగంలో చేసే ప్రయత్నాలు సఫలీకృతమవుతాయి. విదేశీ వాణిజ్యం గరిష్ట స్థాయిలో ఉంటుంది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ బిడ్డ కోసం బహుమతిని తీసుకురావొచ్చు. సమాజంలో గౌరవం పెరుగుతుంది. సామాజిక హోదా, ప్రతిష్ఠలు పెరుగుతాయి. పనిలో శత్రువుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే వారు మీకు హాని కలిగించడానికి ప్రయత్నించొచ్చు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు భాగస్వామ్యంతో వ్యాపారం చేయాలని ఆలోచిస్తుంటే, ఈ సమయం అనుకూలంగా ఉంటుంది. భవిష్యత్తులో మీకు పూర్తి మద్దతు లభిస్తుంది. పిల్లల భవిష్యత్తు గురించిన ఆందోళనల నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

# పర్యావరణానికి ముప్పు ప్లాస్టిక్ పేపర్, గుడ్డ సంచులు వాడాలి:డా.మానికి రెడ్డి



**కాకినాడ,జూలై 3 (వార్తాప్రభ) :** ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ముప్పు ముప్పు వాటిల్లుతుందని,నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడి ప్రత్యామ్నాయంగా పేపర్,గుడ్డ సంచులను వాడాలని ప్రముఖ సామాజిక వేత్త,మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్. మానికిరెడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల రహిత దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దీనిని నివారించడానికి ప్రతి ఒక్కరు,ముఖ్యంగా యువత నడుంబిగించాలన్నారు.గతంలో చిన్న,చిన్న దుకాణాలు మొదలు పెద్ద, పెద్ద వ్యాపార సంస్థల వంకు పేపర్ సంచులను ఉపయోగించేవారని,ఏవైనా ద్రవ పదార్థాలు తీసుకెళ్ళేందుకు గాజు సీసాలు, స్టీల్ వంటి వస్తువులు వాడేవారన్నారు. అటువంటిది నేడు పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ తో తయారు చేసిన సంచులు వినియోగం పెరగడం దురదృష్టకరం అన్నారు.ఉదయం లేచిన దగ్గర నుండి ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా కాకా హోటల్ నుండి కేఫ్, రెస్టారెంట్లలో సైతం కాఫీ,పాలు,చట్నీలు,కూరలు, సాంబారు సైతం నాసిరకం కవర్లలో ప్యాక్ చేసి ఇవ్వడం పొరపాటుగా మారిందన్నారు.ఒక ప్రక్క ప్రభుత్వం నాసిరకం ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధించినా కాకినాడ నగరంలో యధేచ్ఛగా ఈ నాసిరకం ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారని అన్నారు.కావున వీటి నివారణకు ప్రజలు,యువత ముందుకు రావాలని కోరారు.మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి హోటళ్లకు స్టీల్ బాక్స్ లు, క్యారేజ్ లు తీసుకెళ్ళి మనకు కావలసిన పదార్థాలు తెచ్చుకోవాలి అన్నారు.అలాగే కురగాయల బజారుకు వెళ్ళేటప్పుడు గుడ్డు సంచులను విధిగా తీసుకెళ్ళాలని డా.మానికి రెడ్డి సూచించారు.పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలని డా.మానికి రెడ్డి కోరారు.

# పోలవరానికి విదేశీ నిపుణుల బృందానికి అభినందనలు తెలిపిన రాష్ట్ర సాగునీటి సంఘాల సారథులు



**హనుమాన్ జంక్షన్,జూలై 3 (వార్తాప్రభ) :** ఈరోజు ఉదయం పోలవరం ప్రాజెక్టు డ్యాం అతిథి గృహంలో అదితి గృహంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన డ్యామేజ్ ని పరిశీలించడానికి వచ్చిన డ్యాం భద్రత నిపుణులు అయినా కెనడా దేశానికి చెందిన జియో టెక్నాలజీ నిపుణులు సీన్ ఇన్ సెన్స్ బర్గ్ ను అమెరికా దేశానికి చెందిన డేవిడ్ బి పాల్ ను కెనడాకు చెందిన జలశక్తికి ప్రపంచ సలహాదారుగా ఉన్న రిచెడ్ డోనెల్లిని రాష్ట్ర సాగు నీటి వినియోగదారుల సంఘాల సమైక్య అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు కృష్ణ, తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ చైర్మన్ గుండప్పనేని శ్రీనివాసరావు, రాష్ట్ర నీరు చెట్టు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కవులూరి రాజ, చంద్రమౌళి, తదితరులు కలిసి రైతు పచ్చ కండవా వేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును సంరక్షించడానికి వారు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.

CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహాబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

ప్రొ॥జి.రాంబాబు సెల్ 991228666 9010033294
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇల్లు,స్థలాలు,పొలాలు
అమ్మదలచిన,కొనదలచినచో మరియు
మీ జీవిత భద్రత కోసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పెయు, అల్యుమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

రసాయనాలతో పండించిన ఆహారం ప్రమాదం, మరి రసాయనాలతో తయారు చేసిన మందులు ప్రమాదం కాదా? సేంద్రీయ ఆహారం, హోమియో వైద్య చికిత్స మాత్రమే మీకు సురక్షితం.
Dr. SULOCHANA EMERGENCY HOMOEO HOSPITAL'S
కర్నూలు - నందాల - ఆళ్లగడ్డ అపాయింట్ కొరకు
79013 - 38981
అన్ని రకాల ఎమర్జెన్సీ కేసులు, దీర్ఘ కాలిక జబ్బులు చూడబడును.

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో హోంమంత్రి అనిత

## అవ్వా తాతల కళ్ళలో ఆనందం : డా. చప్పిడి





**పాయకరావుపేట,జూలై 3 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పాలన సాగిస్తున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన అలాగే ల్యాండ్ టైటిలింగ్ విధానం రద్దు, అవ్వ తాతలకు వృద్ధాప్య పింఛన్ రూ.3000 నుండి 4000లకు పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు జూలై ఒకటో తారీఖున ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నాయుడు ఏరోజైతే 4000 పెన్షన్ చేస్తానని అన్నారో అప్పటి నుండి బకాయి రూ.3000లు అలాగే ప్రస్తుత నెల పింఛన్ 4000తో కలిపి మొత్తం రూ.7000లు అందించడం జరిగిందని ఇది ఆంధ్ర రాష్ట్రం అంతా ఒక పండగ వాతావరణాన్ని సృష్టించిందని పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డా. చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం పెద్ద గుమ్ములూరు గ్రామంలో ఆంధ్ర రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పెన్షన్ పండుగ కార్యక్రమం సభను ఏర్పాటు చేసి అవ్వాతాతలకు పెన్షన్ అందజేయడం జరిగింది కార్యక్రమంలో అనిత మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఏవైతే హామీలను ఇవ్వడం జరిగిందో అవన్నీ త్వరలోనే నెరవేరుస్తామని ఖచ్చితంగా ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాబోయే ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకు వెళ్లడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ మండల అధ్యక్షులు,నియోజకవర్గ టిడిపి ప్రధాన కార్యదర్శి, మహిళ అధ్యక్షురాలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ గురు స్వామి మాగంటి కు ఘననివాళులు



**విస్సన్నపేట,జూలై 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల మాజీ ఎంపీపీ మాగంటి కృష్ణమోహన్(చిట్టిబాబు) ప్రథమ వర్ధంతి సందర్భంగా స్వామి అయ్యప్ప జ్యోతి పీఠం భక్తులు ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వామి నెక్కలపు వెంకట కుటుంబరావు మాట్లాడుతూ మాగంటి కృష్ణమోహన్ తెలుగుదేశం పార్టీ తొలి ఎంపీపీ అని పరిపాలనా దక్షత క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అన్నారు. రాజకీయంగా ఎంత ఎత్తుకు ఎదిగిన అందరినీ ఆప్యాయంగా పలకరించి వారని ముఖ్యంగా మీడియాకు దగ్గరగా ఉండేవారు అని చెప్పారు.ఆనాడు వాట్సప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ టెలిగ్రామ్ వంటి సాధనాలు అందుబాటులో లేకపోయినలేకపోయిన ఫోటోజనిక్ ఫేస్ తో ఆరడుగుల అజానుబావుడైన ఆయన ఆయనకున్న వాగ్దాటితో ఎలాంటి సమస్యనైనా అదుపులోకి తెచ్చుకునే వారని చెప్పారు. రాజకీయాలలో ఏ వ్యక్తికైనా ముఖ్యంగా కావాల్సింది కలుపుగోలుతనం ఎదుటివారిని ఆప్యాయతతో మాట్లాడటం ఏ పరిస్థితులలో తన వద్దకు వచ్చాడు అన్న విషయాన్ని తెలుసుకొని భుజం తట్టి నేనున్నానని భరోసా ఇవ్వటం అనేది ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. స్వామి అయ్యప్ప జ్యోతి పీఠంలో అయ్యప్ప భక్తులు గురు భవాని నందమూరి రంగారావు స్వామి , మాచిన అరవింద్, నెక్కలపు చెన్నారావు, ఉప్పు రామాంజనేయులు, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ

లావణ్య టింబర్ & ఫర్నీచర్ వర్క్స్
మా వద్ద అన్నిరకముల టేకు మరియు మారుజాతి కలప లభించును.
యల్.బి.యస్. రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, సీతారామపురం, విజయవాడ.

# సామాజిక మార్పుకు క్రైస్తవ విద్య బైబిల్ కాలేజ్ గౌరవ డైరెక్టర్ సాల్మన్ రాజు



**అమరావతి,జూలై 3 (వార్తాప్రభ) :** సామాజిక మార్పుకు క్రైస్తవ విద్య దోహదం చేస్తుందని సిటిజి యూనివర్సల్ బైబిల్ కాలేజ్ గౌరవ డైరెక్టర్ సాల్మన్ రాజు అన్నారు. బుధవారం క్రైస్ట్ టు గాస్పల్ మినిస్ట్రీస్ 24వ గ్రాడ్యుయేషన్ అండ్ ఆర్డినేషన్ కార్యక్రమం గాంధీ నగర్ లోని ఒక హోటల్లో జరిగింది. మినిస్ట్రీస్ ఆధ్వర్యంలోని కళాశాలల్లో క్రైస్తవ విద్య లో పాస్టర్లు 6, సిటిహెచ్, డిప్లమా1, బిటిహెచ్ 8, ఎమ్ టి హెచ్ 2, పీహెచ్డీ 2 పూర్తి చేసిన వారికి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా సాల్మన్ రాజ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి యొక్క విశ్వాసాన్ని ఏర్పరచడంతోపాటు ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, మతపరమైన జీవితాలలో సమాజంలో మార్పులను తీసుకురావడమే క్రైస్తవ విద్య లక్ష్యమని తెలిపారు. 2015 సంవత్సరం నుండి తమ సంస్థ ద్వారా కుల మత వర్గ భేదం లేకుండా పేద విద్యార్థులకు, వృద్ధులకు తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా ఆసక్తి కలిగిన వారికి క్రైస్తవ విద్యలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సరోజ సాల్మన్, డాక్టర్ లంక విజయ కుమారి, విజయవాడ కాలేజీ ప్రిన్సిపల్ టి నాగభూషణం, అమరావతి కాలేజ్ ప్రిన్సిపాల్ నండూరి ఆదాము, సెక్రటరీ సిహెచ్ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సినీ ప్రపంచంలో ఎన్టీఆర్.... బాహ్య ప్రపంచంలో ఎమ్మెల్యే శ్రీనువాస్ రావు



**విస్సన్నపేట,జూలై 3 (వార్తాప్రభ) :** సమాజంలో ప్రతి 30 సంవత్సరాలకు ఒకరు టార్చ్ బ్యారర్ గా వస్తారని సమాజంలో అవకతవకలను సరి చేసే వ్యక్తిగా ఉంటూ పరకాయ ప్రవేశం తో ఏ పాత్రనైనా ఇమడగలిగిన వ్యక్తులలో తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు ఒకరని సర్వత్రా అనుకుంటున్నారు. లా అండ్ ఆర్డర్ నిర్వహించే పోస్టులు పొందే వారికి విద్యను అందించే మెగామైటీ మేధావిగా బిఈడి టెట్ వంటి కోచింగ్ నిరుద్యోగ చెల్లెళ్ల కు తమ్ముళ్లకు ఉచితంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఆపద్బాంధవుడుగా మట్టి వాసనలు ఆస్వాదిస్తూ నాటు వేస్తూ అన్నదాతగా పాత్ర ఏదైనా సినీ నీలాకాశంలో మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు వలె బాహ్య ప్రపంచంలో తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ సేవలు అందించడం పట్ల పలువురు కొనియాడుతున్నారు.

# కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నుంచి బిజెపిలోకి..



**శేరిలింగంపల్లి,జూలై 3 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తాండ కు చెందిన కాంగ్రెస్ నాయకులు మహేష్ , నరసింహ,సిద్దు,బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బుధవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ కార్యాలయం లో కాంగ్రెస్ నుండి బీజేపీ పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బీజేపీ శక్తివంతమైన పార్టీ అని, అందరి చూపు బీజేపీ వైపే ఉందని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చూపించిందని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ప్రజా సంక్షేమం,అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు.బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లబిస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,సీనియర్ నాయకులు శేఖర్,ప్రభాకర్,మన్నేరమేష్,ప్రసాద్,మహేష్,నరసిం హా,ప్రసాద్,యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తా

◆ శాసనసభ్యులు ఆరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూలై 3 (వార్తాప్రభ):** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధాత్రి నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో స్మశాన వాటిక ను అభివృద్ధి చేయాలని,కాలనీ లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరియు కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన స్మశాన వాటిక ను త్వరలోనే అభివృద్ధి చేస్తామని,అంబేద్కర్ నగర్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని,స్మశాన వాటిక ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని,స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని,స్నానపు గదులు,మంచి నీటి వసతి,దాహన సంస్కరణ వాటిక మరియు సీసీ రోడ్లు వంటి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని,అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.త్వరితగతిన పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అదేవిధంగా కాలనీ లో విద్యుత్ అంతరాయం కల్గకుండా ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయాలని,అవసరమున్న చోట విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులతో ఫోన్ లో మాట్లాడినారు.ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు.అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధాత్రి నాథ్ గౌడ్ మరియు అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు నాగరాజు, గోపాల్,కేశవ్,బాబీ,సీతారాం మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల వద్ద పోలీస్ తనిఖీ!!

- భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు పరిశీలన
- దొంగతనాలు, ఏటీఎం మోసాలకు చెక్ పెట్టే ఇన్స్పెక్షన్
- ఇంద్ర సేనారెడ్డి, గోదావరిఖని ఒకటవ పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 3 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు బ్యాంకుల వద్ద పోలీస్ తనిఖీ బుధవారం ముమ్మరంగా కొనసాగినది. వన్ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇంద్ర సేనారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బృందం బ్యాంకుల వద్ద మరియు ఏటీఎం కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు పరిశీలన చేశారు. బ్యాంకుల వద్ద డబ్బు దొంగతనాలు, ఏటీఎం మోసాలకు చెక్ పెట్టే ఇన్స్పెక్షన్ తరచూ నిర్వహిస్తామని సీఐ వివరాలను వెల్లడించారు. ఇబ్బందికర అంశాలు తలెత్తిన, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన డయల్ హండ్రెడ్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.



# మత్తు జోలికి పోయి బతుకులు చిత్తు చేసుకోకండి!!

- బాగా చదువుకొని నవభారత నిర్మాణంలో పాత్రధారులు అవ్వండి
- సైబర్ నేరాలు, డ్రగ్స్ మత్తుపై అవగాహనతో నడుచుకోండి
- వెంకటరమణ, రామగుండం సైబర్ క్రైమ్ ఏసిపి




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 3 (వార్తాప్రభ ప్రతినిధి)** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత పూర్తి అవగాహనతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు రామగుండం సైబర్ క్రైమ్ ఏసిపి వెంకటరమణ. ఈ మేరకు బుధవారం గోదావరిఖని పట్టణంలోని ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు, డ్రగ్స్, మత్తు మందులు, గంజాయి నిషేధం, సోషల్ మీడియాపైన, మహిళలు, పిల్లల భద్రత గురించి, పోలీస్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాలు , పిల్లలపైన సోషల్ మీడియా ప్రభావం, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... మత్తు జోలికి పోయి యువత జీవితాలను చిత్తు చేసుకోవద్దని సూచించారు. బాగా చదువుకొని నవభారత నిర్మాణంలో పాత్రధారులు కావాలి అని తెలిపారు. అవగాహన కార్యక్రమంలో ఇన్ స్పెక్టర్ కృష్ణమూర్తి, సిబ్బంది వెంకటేష్, కుమార్, శ్రీనివాస్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి "ఎంట్రన్స్"లోనే అనారోగ్యం!!

- బురదతో స్వాగతం పలుకుతున్న గరీబోడి దవాఖాన
- పచ్చపెన్ను ఆఫీసర్లు ఈ మడుగు ఎట్లా దాటాలే
- చిన్న సమస్యను కూడా తీర్చక చోద్యం చూస్తున్న నిర్లక్ష్య అధికారులు
- సూపరింటెండెంట్ తీరుపై తీవ్ర అసంతృప్తిలో రోగులు, ప్రజలు




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 3 (వార్తాప్రభ ప్రతినిధి )** ఆసుపత్రి "ఎంట్రన్స్"లోనే అనారోగ్యం. బురదతో స్వాగతం పలుకుతున్న గరీబోడి ( సర్కారు ) దవాఖాన. అవును ఇది అక్షరాల సత్యం. చినుకు పడిందంటే చాలు ఆసుపత్రి ఎంట్రన్స్ గేటు బురదమయంతో ఒక కుంటను తలపిస్తున్నది. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులు, రోగి బంధువులు ఆ మడుగును దాటలేక నానా అవస్థలు పడుతున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఈ సమస్యని ఎందుకు పరిష్కరించడం లేదని పబ్లిక్ గా పబ్లిక్ డిమాండ్ చేస్తున్నారు. పచ్చపెన్ను ఆఫీసర్లు ఈ మడుగు ఎట్లా దాటాలే అని ప్రశ్నిస్తున్నారు. మహిళల సమస్య ఈ ప్రాంతంలో తీవ్రంగా ఉంది. బురదలో నడవలేరు దాటి వెళ్లలేరు. సమస్య పరిష్కారం కోసం ఎదురుచూపులు. ప్రభుత్వాలు, అధికారులు మారినా సమస్యల తలరాత మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న సమస్యను కూడా తీర్చక చోద్యం చూస్తున్న నిర్లక్ష్య అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థుల సమస్యలను పట్టించుకోలేని ఎస్ఓ ని సస్పెండ్ చేయాలి

◆ వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



**వలిగొండ: జూలై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలోని వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని బాలికల వసతి గృహం లోనీ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల పర్యవేక్షణ నిర్వహించని ఎస్ ఓ సస్పెండ్ చేయాలన్నారు.హాస్టల్లో 110 మంది విద్యార్థులు ఉంటే 10 కిలోల చికెన్ 110 మందికి సరిపెట్టడం సరైంది కాదని వారు విమర్శించారు అదేవిధంగా హాస్టల్లో కరెంటు సమస్యలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది అన్నారు హాస్టల్లో విద్యార్థులకు ఏదైనా అనారోగ్య పరిస్థితి ఎదురైతే అక్కడ పట్టించుకోనికి వార్డెన్ లేక అవస్థలు పడుతున్న పరిస్థితి ఎదురవుతుందన్నారు వెంటనే హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలన్నారు.అదేవిధంగా హాస్టల్లోకి పాములు తేళ్లు రావడంతో విద్యార్థులు భయాందోళన గురవుతున్నారు.వెంటనే అక్కడున్న ప్రాంతాన్ని శుభ్రపరిచి విద్యార్థులు భయాందోళనకు గురవకుండా చూడాలన్నారు.అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన పాలు అందించకుండా హాస్టల్లోకి కల్తీ ప్యాకెట్ పాలను తీసుకొచ్చి పబ్బం గడుపుతున్న పరిస్థితి ఏర్పడ్డది అన్నారు.అదేవిధంగా హాస్టల్లో ప్రధానమైన సమస్య ఆడపిల్లలకు వాష్ రూమ్ డోర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు ప్రభుత్వం వెంటనే ప్రస్తుతం హాస్టల్లో ఉన్న బాత్రూంలకి అన్ని డోర్లు ఏర్పాటు చేయాలన్నారు.వెంటనే డీఈఓ స్పందించి హాస్టల్ ని సందర్శించి విద్యార్థుల సమస్యలు నేరుగా తెలుసుకొని పర్యవేక్షణ లోపంగా వ్యవహరిస్తున్న ఎస్ఓ సస్పెండ్ చేయాలన్నారు ప్రభుత్వం చాలీచాలని పైసలతో సంక్షేమ హాస్టల్ అభివృద్ధి చేయడం ఎలా అని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్ నాయకులు ఏసోఫ్,వినయ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టను తొలగించి వ్యవసాయ మార్కెట్ గా మార్చాలి - సిపిఎం డిమాండ్



**వలిగొండ:జూలై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పొద్దుటూరు గ్రామంలో ఉన్న 'యేనే' గుట్టను తొలగించి చదును చేసి రైతులకు ధాన్యం పోసేందుకు వ్యవసాయ మార్కెట్ గా మార్చాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.బుధవారం సిపిఎం పోరుబాటలో భాగంగా ప్రొద్దుటూరు గ్రామంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఈయన గుట్టను సిపిఎం బృందం పరిశీలించింది 'యేనే' గుట్టపై ఉన్న రాళ్లను తొలగించి చదును చేసి రైతుల సౌకర్యార్థం వ్యవసాయ అవసరాలకు దాన్యం కొనుగోలు కేంద్రంగా మార్చాలని దీనిపై ప్రభుత్వం స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించాలని కోరారు.పొద్దుటూరు గ్రామ రైతులకు వ్యవసాయ మార్కెట్ స్థలం లేకపోవడంతో అక్కడనుండి ఏదుళ్ళ గూడెం స్టేజి వద్ద ఉన్న ప్రైవేట్ భూమిని లీజుకు తీసుకొని మార్కెట్ ను కొనసాగిస్తున్నారని అన్నారు ప్రొద్దుటూరు నుండి ఏదుళ్ళగూడెం స్టేజి వరకు ధాన్యాన్ని తరలించడానికి రైతులపై అదనపు భారం పడుతుందని ట్రాక్టర్ల కిరాయిలు భారంగా మారి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గోకారం,వర్కట్ పల్లి చివార్ల నుండి సుమారు మూడు, నాలుగు కిలోమీటర్ల దూరం ధాన్యాన్ని తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు ప్రభుత్వం వెంటనే గ్రామంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఈనే గుట్టను చదును చేసి మార్కెట్ గా మార్చాలని కోరారు.అదేవిధంగా పొద్దుటూరు గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో వలిగొండ మరియు భువనగిరికి వెళ్లే విద్యార్థులు, ప్రయాణికులు,ప్రజలు తీవ్రమైన ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు వెంటనే నూతన బస్సును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ఏలే కృష్ణ,సిపిఎం గ్రామ శాఖ సహాయ కార్యదర్శి పెద్దబోయిన నరసింహ,సిపిఎం నాయకులు గొలనుకొండోజు స్వామి,బొడ్డు శంకర్,బాల నరసింహ,పెద్దబోయిన భీమరాజు,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే నా లక్ష్యం

– కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,జూలై 3 (వార్తాప్రభ):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా పోటీ పడి చదివి మంచి ఫలితాలు సాధించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలో చుట్టుపక్కన ప్రాంతలలో నివసిస్తున్న పేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించబడిన ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులు చదువుతో పాటుగా మానసిక ఉల్లాసంగా ఉండాలని ఏర్పర్చిన మెటల్ ప్లే గ్రౌండ్ పరికరాలను కార్పొరేటర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే నా లక్ష్యంగా స్కూల్ నిర్మించడం జరిగిందని అన్నారు. ప్రతిఒక్క విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి, ఉన్నతమైన పదువులను అధిరోహించాలని ఆకాక్షించారు.విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను కార్పొరేటర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, పాఠశాల హెచ్ఎం గంగాధర్ రావు, దేవదాసు,ఛైర్మెన్ బస్వరాజ్, వార్డ్ మెంబర్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ శ్రీకళ,గోపాల్ యాదవ్,ఉపాధ్యాయులు అశ్రఫ్,మల్లికాంబ మరియు షఫీ, సబియా తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం... పచ్చని భారతదేశాన్ని నిర్మిద్దాం!!

- దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగదనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ
- కందుల సంధ్యారాణి, రామగుండం బిజెపి నేత



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 3 (వార్తాప్రభ ప్రతినిధి)** మొక్కలు నాటుదాం... పచ్చని భారతదేశాన్ని నిర్మిద్దాం అని రామగుండం నియోజకవర్గం ప్రజలను కోరారు బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి. ఈ మేరకు బుధవారం నియోజకవర్గ పరిధిలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ....సమైఖ్య భారతావని కోసం గాను ప్రాణాలర్పించిన త్యాగధనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. పార్టీ శ్రేణులందరూ డా.శ్యాం ప్రసాద్ముఖర్జీ ఆశయ సాధన కోసంగాను అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పసుపు నీళ్లతో సాంబారు... పప్పు!!

- గొర్రెల మంద మాదిరి డైనింగ్ హాలు, రూములు
- శుభ్రత పరిశుభ్రత లేని టాయిలెట్లు, బాత్ రూములు
- ప్రభుత్వ బాలుర, బాలికల హాస్టల్లో అనేక సమస్యలు
- సత్వరమే పరిష్కరించి విద్యార్థుల ఆరోగ్యం రక్షించండి
- జిల్లా అదనపు కలెక్టరుకు ఫిర్యాదు పత్రం
- వడ్లకొండ మహేందర్ గౌడ్, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ కమిటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 3 (వార్తాప్రభ ప్రతినిధి)** పసుపు నీళ్లతో సాంబారు... పప్పు...గొర్రెల మంద మాదిరి డైనింగ్ హాలు, రూములు అలాగే శుభ్రత పరిశుభ్రత లేని టాయిలెట్లు, బాత్ రూములు గోదావరిఖనిలోని ప్రభుత్వ బాలుర, బాలికల హాస్టల్లలో దర్శనం ఇస్తున్నాయని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బుధవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ కమిటీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టరుకు ఫిర్యాదు పత్రం అందజేశారు. ప్రభుత్వ బాలుర, బాలికల హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయి అని నెలకు రెండుసార్లు తనిఖీలు నిర్వహించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి అని ఫిర్యాదు పత్రంలో డిమాండ్ చేసినట్లు వివరాలను తెలిపారు అధ్యక్షులు. సమస్యలను పరిష్కరించి విద్యార్థుల ఆరోగ్యం రక్షించండి అని కోరారు. ఫిర్యాదు పత్రం అందజేసిన వారిలో కమిటీ సభ్యులు కిరణ్, కనకయ్య రామరాజు ఉన్నారు.

# కొట్టుకు పోయిన వంతెనల స్థానంలో కొత్తవి నిర్మించటానికి చర్యలు చేపట్టాలి

## ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ స్థాయి సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి :జూలై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్రగిరి నియోజకవర్గంలో 2021 నవంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారుల పైన వంతెనల స్థనంలో వెంటనే కొత్త వంతెనలు నిర్మించటానికి చర్యలు చేపట్టాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. చిత్తూరులో బుధవారం నిర్వహించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ స్థాయి సమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గన్నరు. ముందుగా జిల్లా కార్యలయంలో టిడిపి పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొని వచ్చారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన జగనన్న కాలనీలలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని, కాలనీలకు భూములు ఏ విధంగా సేకరించారో, ఇండ్లను ఎవరు నిర్మింప చేశారో, నిర్మణాలు ఎంత వరకు వచ్చయి వంటి వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చంద్రగిరి నియోజకవర్గం తొండవాడ, ఎం కొంగర వారి పల్లి, సి రామాపురం సమీపాన ఏర్పాటు చేసిన హౌసింగ్ కాలనీలలో పలువురు అనర్హులకు పట్టాలు ఇచ్చినట్లు తెలుస్తూ ఉందని వాటిపైన వెంటనే విచారణ జరపాలని కోరారు. అదేవిధంగా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు టిట్కో ఇండ్లను నిర్మించి ఇవ్వటానికి స్థలం కేటాయించాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. గత పాలనలో చంద్రగిరి అన్ని విధాల వెనకబడి ఉందని, అభివృద్ధి చేయటానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మానస సరోవరం పేరుతో చేపట్టిన గుండెలపై పూర్తి విచారణ చేయాలన్నరు. సహజ వనరులైన ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాకు గురి అయ్యాయని, వాటిపైన చర్యలు తీసుకోవాలన్నారు. చంద్రగిరి నియోజకవర్గం మొత్తం మీద రోడ్లు పూర్తిగా దెబ్బ తిన్నాయని వాటిని మరమ్మత్తులు చేయించాలని సభకు వివరించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ స్థాయి సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## చిక్కుల నుంచి హక్కుల దాకా.. 'ప్రత్యేక హోదా'!!

ఒకప్పుడు ప్రత్యేక హోదా అంటే.. పెద్ద చిక్కు. ఇతర రాష్ట్రాలు ఏమంటాయో.. అనే బెంగ. కేంద్రం ఇస్తుందా? అనే సందేహాలు.. వెరసి.. బిహార్ సహా.. ప్రత్యేక హోదా కోరుతున్న పశ్చిమబెంగాల్, ఏపీ, ఒడిసా వం టి రాష్ట్రాలు తల్లడిల్లాయి. అయితే.. ఇప్పుడు మాత్రం చిక్కుల్లేవా? అంటే.. ఉన్నాయి. కానీ, కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఏర్పడకపోవడంతో పాటు.. ప్రత్యేక హోదా కోసం సుదీర్ఘంగా నిరీక్షిస్తున్న పార్టీలే మోడీ సర్కారును నిలబెట్టడంతో ఇప్పుడు ఆయా రాష్ట్రాలకు హక్కుగా పరిణమించింది. ఈ ప్రభావమే.. బిహార్‌లో కనిపిస్తోంది. తాము కేంద్రంలోని మోడీ సర్కారుకు మద్దతిస్తున్నామన్న ధీమాతో నే అక్కడి జనతాదళ్ యునైటెడ్ పార్టీ అధినేత, సీఎం నితీష్ కుమార్.. ప్రత్యేక హోదాపై ఏకంగా అసెం బ్లీలోనే తీర్మానం చేశారు. వాస్తవానికి ఈ విషయంపై కూటమి పార్టీల నాయకుడిగా ఆయన ప్రధానితో ముందుగా మాట్లాడి ఉండాల్సింది. కానీ, అలా చేయలేదు. తనంతట తనే అసెంబ్లీలో బిల్లు పెట్టి తీర్మానం చేయించుకున్నారు. అంటే.. ఒకప్పుడు జార?ండ్ వద్దందని, మహారాష్ట్ర కాదందని చిక్కులు ఎదుర్కొన్న నితీష్ కుమార్.. ఇప్పుడు కేంద్రంలో పరిస్థితి మారడంతో ప్రత్యేక హోదాను హక్కుగా భావిస్తున్నారు. ఇక, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌కు ప్రత్యేక హోదా కల్పించాలన్న డిమాండ్ ఉంది. ఎందుకంటే.. ఇక్కడివారు ప్రత్యేక రాష్ట్రమే కోరుతున్నారు. దీంతో ఇక్కడ ఈ ప్రాంతానికి ప్రత్యేక హోదా కల్పించడంద్వారా.. సమస్యను పరిష్కరించాలని చూస్తున్నారు. దీంతో ఈ చిక్కులు ఇతర రాష్ట్రాలకు కూడా ముసురుకున్నాయి. అయినా.. ఇప్పు డు కూటమి పార్టీలు హక్కుగా భావిస్తున్నారు. ఏపీ సహా.. బిహార్ రాష్ట్రాలు కేంద్రంలో కూటమి సర్కారులో భాగస్వామ్య పార్టీలుగా ఉన్నాయి. దీంతో ఏపీ, బిహార్‌లకు ప్రత్యేక హోదా ఇచ్చే అంశంపై ప్రయత్నాలు చేయొచ్చు. కానీ, ఇదే సమయంలో మోడీకి ప్రధాన చిక్కు.. ఒడిశా. ఇక్కడ కూడా సుదీర్ఘ కాలంగా ప్రజలు హోదా కోసం.. ఉద్యమిస్తున్నారు. నవీన్ పట్నాయక్ సర్కారు.. గత ఎన్నికల్లో హామీ కూడా ఇచ్చింది. అయినా.. తీసుకురాలేక పోయింది. ఇక, ఇప్పుడు.. రాష్ట్రంలో బీజేపీనే అధికారంలో ఉంది. ఈ నేపథ్యంలో ఒడిశాకు ఇవ్వకుండా.. మిగిలిన రాష్ట్రా లకు ఇవ్వడం మోడీకి సాధ్యమయ్యే పనికాదు. సో.. ఒకప్పటి చిక్కుల నుంచి హక్కుల వరకు వచ్చినా.. సాధించడం అంత ఈజీ అయితే.. కాదనే అభిప్రాయం వ్యక్తమవుతుండడం గమనార్హం.

## భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించిన -కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్





**జవహర్ నగర్,జూలై, 3:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 28వ డివిజన్ అయ్యప్ప దేవాలయం పక్కన మున్సిపల్ నిధులతో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కార్పొరేటర్ నిహారిక గౌడ్ 3 లక్షల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జవహర్ నగర్ ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కార్పొరేటర్లు, కారింగుల నిహారిక గౌడ్, జమాల్ పూర్ నవీన్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, రమేష్ చారి, సింగన్న, బాలరాజు,దేవేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్,రాజు, బూడిద వెంకటేష్,చెన్నారెడ్డి, శ్రీమన్నారాయణ,శ్రీనాథ్,మిట్టు,బిక్షపతి,ఎం మంజుల, విజయలక్ష్మి,రవి,భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో ఉచిత చిన్నపిల్లల వైద్య శిబిరానికి విశేష స్పందన



**తిరుపతి,జూలై 03.(వార్తాప్రభ ప్రతినిధి) :** :శ్రీరామచంద్రా మెడికల్ సెంటర్ , శ్రీసిటీ ఫౌండేషన్ సంయుక్తంగా స్థానిక మెడికల్ సెంటర్ ఆవరణలో బుధవారం నిర్వహించిన చిన్నపిల్లల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చెన్నై శ్రీరామచంద్రా హాస్పిటల్స్ ప్రత్యేక వైద్య నిపుణుల బృందం ఇందులో వైద్య సేవలు అందించారు. శిబిరంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పరిసర ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 200 మంది పిల్లలకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. పలువురి పిల్లలలో రక్తహీనత, చర్మ వ్యాధి సమస్యలు ఉన్నట్లు వైద్య పరీక్షలలో డాక్టర్లు గుర్తించారు. ఈ మేరకు తీసుకోవలసిన చికిత్స, జాగ్రత్తలను పిల్లల తల్లితండ్రులకు వారు సూచించారు. శ్రీసిటీ ఫౌండేషన్ ప్రతినిధులు నిరీషా సన్నారెడ్డి, సురేంద్ర కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## శివశక్తి నగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా అంతరయాన్ని నివారించండి

స్థానిక విద్యుత్తు శాఖ ఏ ఈ రామలింగేశ్వరరావు కి వినతిపత్రం అందజేసిన శివశక్తి నగర్ వాసులు



**విజయవాడ పశ్చిమ జులై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి )**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పక్కనున్న శివశక్తి నగర్ వాసులు బుధవారం ఉదయం స్థానిక విద్యుత్తు శాఖ ఏ ఈ రామలింగేశ్వరరావు కి తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలిగించాలని వినతిపత్రం అందజేశారు. నగరంలో, అలాగే రూరల్ ప్రాంతాల్లో ఎక్కడా లేని విధంగా విద్యుత్తు సరఫరా అంతరాయం ఈ ప్రాంతాల్లో మాత్రమే ఎక్కువగా ఉందని గాల్లో దీపంలా చిరుజల్లులుకు,కాస్త వేగంగా గాలి వీచినా శివశక్తి నగర్ ప్రాంతంలో ఉన్న సాయి అమరావతి హైట్స్,అస్త్ర అపార్ట్మెంట్, విష్ణుష్ హైట్స్ అపార్ట్మెంట్స్ లో విద్యుత్తు సరఫరా కి అంతరాయం ఏర్పడుతుంది. అలాగే విద్యుత్తు సరఫరా లో హెచ్చు తగ్గులు వల్ల టీవీ లు, మిక్సీలు ,బల్బులు కాలిపోతున్నాయి.ఎలా పాలా లేకుండా విద్యుత్తు సరఫరా అంతరాయం వల్ల వృద్ధులు, చిన్నారులు,అసౌకర్యానికి గురై నిద్రలేమి రాత్రుళ్ళు గడపాల్సి వస్తోంది. పైగా వర్షాకాలంలో ఎదురయ్యే దోమకాటు, ఈగలు మోత వెరసి ఆ ప్రాంతంలో జీవనం నరకప్రాయంగా మారింది. విద్యుత్తు సరఫరా విషయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ ప్రాంత అపార్ట్మెంట్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు తమ ఇబ్బందులు వివరిస్తూ ఏ ఈ కి ఇచ్చిన వినతిపత్రం అందించారు.కాగా సమస్య తీవ్రతను అర్థం చేసుకొన్న ఏ ఈ రామలిగేశ్వరరావు సానుకూలంగా స్పందించారు. ఉన్నత అధికారులతో మాట్లాడి సకాలంలో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి అమరావతి హైట్స్ అసోసియేషన్ కార్యదర్శి కంచు శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ కే వెంకట్రావు, విష్ణుష్ హైట్స్ అపార్ట్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి జమ్ము శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల తర్వాత ఎన్టీఆర్ జిల్లాలో జరుగుతున్న దాడుల్లో నిందితులను కఠినంగా శిక్షించాలి

- జిల్లా వైసీపీ నాయకులను కదిలించిన వైసీపీ కార్పొరేటర్ భర్తపై దాడి సంఘటన
- సి పి పి హెచ్ డి రామకృష్ణ కి వినతిపత్రం అందజేసిన వైసీపీ నాయకులు



**విజయవాడ పశ్చిమ జులై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి )**ఎన్టీఆర్ జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత జరుగుతున్న రాజకీయ దాడులుకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ పి హెచ్ డి రామకృష్ణ కి బుధవారం వినతిపత్రం అందజేశారు. విజయవాడలో మంగళవారం తెదేపా జనసేన పార్టీల నాయకుల ప్రోత్సాహంతో ఆ పార్టీల కార్యకర్తలు చెలరేగి వైసీపీ కి సంబంధించిన శిలా ఫలకాన్ని ధ్వంసం చేసి అడ్డుకున్న 44 వ డివిజన్ కార్పొరేటర్ భర్త, వైసీపీ సీనియర్ నాయకుడు మైలవరపు దుర్గారావు పై సుత్తులతో విచక్షణా రహితంగా దాడికి పాల్పడిన సంఘటన పై ఎన్టీఆర్ జిల్లా వైసీపీ నాయకులు చలించిపోయారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చెయ్యాలని వైసీపీ నాయకులు మూకుమ్మడిగా ఈ ఆటవిక దాడిని ఖండించారు. నగర పోలీసు కమిషనర్ ని స్వయంగా కలిశారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు,మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు , విజయవాడ నగర అధ్యక్షులు మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నందిగామ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ , షేక్ ఆసిఫ్ , స్వామి దాసు, కైలే అనిల్ కుమార్ , తిరుపతి రావు , పోతిన వెంకట మహేష్ మరియు న్యాయవాదులు నగర సి పి కి వినతి పత్రం అందజేశారు.

## ఐఓసీఎల్ బాట్లింగ్ ప్లాంట్ లో మాక్ డ్రిల్



**ఇబ్రహీంపట్నం, జూలై 2 (వార్తా ప్రభ ప్రతినిధి):**– కొండపల్లి పారిశ్రామిక వాడలోని ఇండేన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్ లో మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. గుంటూరు మరియు ఎన్టీఆర్ జిల్లాల డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.వి.శివకుమార్ రెడ్డి హాజరయ్యారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం వారి ట్రైనీ తో కలిసి ప్లాంట్ ను సందర్శించారు. 150 ఎంటీ గ్రౌండ్ స్టోరేజ్ బుల్లెట్లో నీటిని తీసివేసేటప్పుడు అత్యవసర పరిస్థితిని సృష్టించడం ద్వారా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఎల్ పీజీ ఆవిరి మేఘాల నిర్మాణం మరియు తదుపరి అగ్ని దృశ్యం ఆవిష్కృతమైంది. డీసీపీ అగ్నిమాపక యంత్రం, మానిటర్లు, హైడ్రాంట్ పాయింట్లు, డెల్యూస్ వాల్వ్ ఆపరేషన్ ద్వారా స్ప్రింక్లర్లు వంటి వివిధ అగ్నిమాపక పరికరాలు ఉపయోగించి మంటలు ఆర్పివేశారు. ఎస్సీఏబీఏ ద్వారా రెస్క్యూ ఆపరేషన్లు, ప్రథమ చికిత్స, గాయపడిన వారిని తరలించడాన్ని ప్రదర్శించారు. ఐఓసిఎల్ విజయవాడ బాటిలింగ్ ప్లాంట్, చీఫ్ ప్లాంట్ మేనేజర్ బి.రామారావు, అధికారులు, ఉద్యోగుల సమక్షంలో ఈ డ్రిల్ నిర్వహించారు. డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ టీమ్ సభ్యుల కృషిని అభినందించారు. ఈ డ్రిల్ ద్వారా ప్లాంట్లో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండవచ్చని తెలిపారు.

## నీట్ పేపర్ లీకేజ్ నిరసిస్తూ విద్యాసంస్థల బంధు ప్రకటన




**గోనెగండ్ల.జూలై 03.(వార్తాప్రభ ప్రతినిధి ) :**నీట్, యూజీసీనెట్ పరీక్ష పేపర్ లీక్ ను నిరసిస్తూ 2024 జులై 4వ తేదీన దేశవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ చేయాలని గోనెగండ్ల మండలంలో విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు మునిస్వామి,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రంగస్వామి, పిడిఎస్ఓ మనోహర్ మాట్లాడుతూ విద్యాసంస్థల యాజమాన్యాలు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థులు బంద్ లో పాల్గొని, తరగతులను బహిష్కరించి ర్యాలీలలో నిరసన కార్యక్రమాలలో పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రకాష్, జలీల్, ఖాసిం వలి, ఎస్ఎఫ్ఐ నారాయణ,రమేష్, పిడిఎస్ఓ అభినందన్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా చేపల వేట సాగించిన వారిపై చర్యలు చేపట్టాలని పోలీసులకు ఫిర్యాదు



**కలువాయి, జూలై 03(వార్తప్రభ):** కలువాయి మైనర్ ఇరిగేషన్ చెరువులో అక్రమంగా చేపలు వేట సాగించిన మత్స్యకార సంఘ సభ్యులు అయిన కొంతమంది వ్యక్తుల పై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని కావలి మత్స్య శాఖ ఏడీ శ్రీనివాసులు తెలిపారు. 2021 సంవత్సరం నుంచి కలువాయి చెరువుని పైలేట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయడం వల్ల దాన్ని మత్స్యకారులకి కూడా లీజు కి ఇవ్వలేదని ఆయన తెలిపారు. అయితే రెండు సంవత్సరాల నుంచి ప్రస్తుత పాలకవర్గం మరియు కొంతమంది రాత్రులు చెరువులో అక్రమంగా చేపలు వేట సాగించారని మాజీ అధ్యక్షుడు వజ్రాల శ్రీనివాసులు, కొంతమంది సభ్యులు వెంకటగిరి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విచారణ నిర్వహించి, అక్రమంగా చేపలు పట్టిన వారి మీద స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.

## ఎన్డీఏ కూటమి నాయకులకు పాలాభిషేకం చేసిన దివ్యాంగులు



**గోనెగండ్ల.జూలై 03.(వార్తాప్రభ ప్రతినిధి ) :** బుధవారం నాడు మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక దివ్యాంగుల కార్యాలయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ, ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గార్ల చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగుల నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగుల పెన్షన్ 3000 రూపాయల నుండి 6000 రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చి, ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ఇచ్చిన హామీని అమలు చేయడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా వారికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేస్తూ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు బీసీ సోమన్న,మహిళా విభాగ అధ్యక్షురాలు నాగ శేషమ్మ, గోనెగండ్ల మండల అధ్యక్షులు సుంకన్న, ఉపాధ్యక్షులు మునిస్వామి, ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా, మండల కోశాధికారి రామాంజనేయులు, తాలూకా అధ్యక్షులు రామాంజనేయులు,నందవరం అధ్యక్షులు గుంటప్ప, గౌరవ అధ్యక్షులు నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు మహదేవ్, తదితర వికలాంగులు పాల్గొనడం జరిగింది.

## జాతీయస్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ చాటిన గోనెగండ్ల విద్యార్థి




**గోనెగండ్ల.జూలై 03.(వార్తాప్రభ ప్రతినిధి) :** ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరీక్షలో గోనెగండ్లకు చెందిన విద్యార్థి ప్రతిభను చాటాడు. బనవాసిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న ఎ.కార్తీక్ జాతీయ స్థాయి మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ పరీక్షలో 5604 ర్యాంకుతో పాటు గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ మేరకు కార్తీక్ ను గోనెగండ్ల గ్రామ ప్రజలు అభినందించారు. అలాగే కార్తీక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందిం చారు. భవిష్యత్తులో మరింత స్థాయికి ఎదగాలని కోరారు.

## ప్రైవేట్ పాఠశాలల బస్సుల సామర్థ్యాన్ని తనిఖీ చేసిన ఎస్సై అయ్యప్ప



**కలువాయి, జూలై 03 (వార్తప్రభ):** నెల్లూరు జిల్లా కావలిలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురవడంతో కలువాయిలో పోలీసులు అప్రమత్తమయ్యారు. కలువాయి మండలంలోని అన్ని ప్రవేట్ పాఠశాల బస్సులను కలువాయి ఎస్సై అయ్యప్ప తన సిబ్బంది తో కలసి పరిశీలించారు. వాహనాల సామర్థ్యం ని క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాలకు ఎప్పటికప్పుడు ఎఫ్.సీ. తో పాటు వాహనాలు కండిషన్ లో ఉంచుకోవలన్నారు. వాహన డ్రైవర్లు విద్యార్థులను తీసుకెళ్లేటప్పుడు జాగ్రతగా వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపరదన్నారు. అతివేగం ప్రమాదకరమని నిదానంగానే బస్సులు నడపాలని పాఠశాల బస్సుల యాజమాన్యానికి మరియు డ్రైవర్లకు ఎస్ఐ అయ్యప్ప సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులకు గాయాలు.

**చల్లపల్లి: అవనిగడ్డ: జులై 3(వార్తాప్రభ ప్రతినిధి)**జాతీయ రహదారి 216పై రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం మధ్యాహ్నం చల్లపల్లి మండలం లక్ష్మీపురం వద్ద లారీ, ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు వ్యక్తులకు రక్త గాయాలు కాగా లారీ డ్రైవర్, క్లీనర్ లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మచిలీపట్నం కోన గ్రామానికి చెందిన కే.శ్రీను అనే వ్యక్తి మరొకరు కలిసి చల్లపల్లి మండలం మంగళాపురంలో ఒక కార్యక్రమంలో పాల్గొని లక్ష్మీపురంలో పని చూసుకుని తిరిగి హైవే ఎక్కుతున్న సమయంలో అవనిగడ్డ వైపు నుంచి వచ్చిన లారీ ఢీకొట్టబోయింది. ఈ క్రమంలో లారీ అదుపుతప్పి వ్యవసాయ భూముల్లోకి దూసుకువెళ్లి పల్టీ కొట్టింది. ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ ప్రాణాలతో బయటపడ్డారు. ద్విచక్ర వాహనంపై ఉన్న శ్రీనుకు కాలు విరిగి గాయాల పాలయ్యాడు. మరో వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికుల సమాచారంతో మోపిదేవి 108 అంబులెన్సు సిబ్బంది ఈఎంటీ కమల్ రాజు, పైలట్ శ్రీచందు ఘటన స్థలికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి క్షతగాత్రులను మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# 100 మంది ఏపీపీటీడీ కార్మిక పరిషత్ లో చేరిక



**ఇబ్రహీంపట్నం, జూలై 3(వార్తా ప్రభ ప్రతినిధి):–** స్థానిక ఆర్టీసీ డిపోలో ఎన్ఎంయూ, ఎంప్లాయీస్ యూనియన్ లకు చెందిన 100 మంది కార్మికులు మంగళవారం ఏపీపీటీడీ కార్మిక పరిషత్ లో చేరారు. కార్మిక పరిషత్ యూనియన్ ప్రెసిడెంట్ గా బి.కృష్ణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎస్.రావు, సెక్రటరీగా ఎస్.కె.దాదా సాహెబ్, జాయింట్ సెక్రటరీగా పి.వి.రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టి.హెచ్.నాయక్, అసిస్టెంట్ సెక్రటరీగా ఎం.లలితా బాయి, ట్రెజరర్ గా కె.శంకరరావు, పబ్లిసిటీ సెక్రటరీగా ఆర్.ఎస్.రావు, కమిటీ సభ్యులుగా వి.ఎస్.ఎస్.రావు, ఎస్.కె.ఎం.సాహెబ్, కె.నవీన్, ఎం.రమేష్, వి.ఆర్.సిహెచ్.రావు ఎన్నికయ్యారు.

# పోతిన మహేష్.. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడు

■ జనసేన నాయకురాలు తిరుపతి అనూష



**విజయవాడ పశ్చిమ, జూలై 3, (వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగా వైసీపీలో చేరిన ఉద్యోగి పోతిన వెంకట మహేష్ ఏ విషయంలోనైనా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని జనసేన 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష హెచ్చరించారు. బుధవారం సితార సెంటర్ లోని తన కార్యాలయంలో ఆమె మీడియాతోమాట్లాడుతు ఫేస్ బుక్ లో వచ్చిన ఫోటోలను డౌన్లోడ్ చేసి ఆ ఫోటోల ఆధారంగా జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ఉన్మాద ప్రేమికుడు మణికంఠ చేసిన హత్యవిషయంలో ఎన్డీయే కూటమి నాయకులపై అసత్యప్రచారం చేయడం సరైంది కాదని, ఈ విషయాన్ని మహేష్ గుర్తుంచుకోవాలని సలహాఇచ్చారు. దారెంట పోతున్నవాళ్లు రాజకీయనాయకులను కలని ఫోటోలు దిగడం షరా మామూలేనని, అలా రాజకీయనాయకులతో దిగిన ఫోటోల ఆధారంగా హంతకుడు తెలుగుదేశం పార్టీకి చెందిన వాడని ప్రచారం చేయడం దారుణమని అన్నారు. అదీకాక గత అయిదేళ్లుగా అల్లాడిన ప్రభుత్వ సిబ్బంది ఎన్డీయే కూటమిప్రభుత్వంలో ఇన్నాళ్లకు నెల మొదటితేదీనే జీతాలు అందుకోవడం పట్ల ప్రభుత్వ ఉద్యోగులు హర్షం వ్యక్తంచేస్తున్న విషయం పోతిన గమనిస్తే మంచిదని అన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన ఫించన్లను ఈనెల ఒకటోతేదీనే 95 శాతం ఇవ్వడాన్ని ప్రజలు హర్షిస్తున్నవిషయం పోతిన మహేష్కు తెలియడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అదృశ్యమైన యువతులు, మహిళలను పట్టించుకోని గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాన్ని గుర్తుచేస్తూ నేడు ఎన్డీయే ప్రభుత్వం, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ మహిళల పట్ల ఎంతో శ్రద్ధతో వ్యవహరిస్తూ మహిళల భద్రత పట్ల భరోసా ఇస్తున్నారని అన్నారు. తప్పిపోయిన వారిని ఇళ్లకు చేర్చిన విషయాన్ని వైసీపీ నాయకులు గుర్తుంచుకుని మాట్లాడాలనిఅనూష స్పష్టంచేసారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు ఆదిత్యరెడ్డి, పసుపులేటి నాగకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పట్టించుకోలేని ఎస్ఓ ని సస్పెండ్ చేయాలి

■ వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు





**వలిగొండ:జూలై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలోని వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని బాలికల వసతి గృహం లోనీ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల పర్యవేక్షణ నిర్వహించని ఎస్ ఓ సస్పెండ్ చేయాలన్నారు. హాస్టల్లో 110 మంది విద్యార్థులు ఉంటే 10 కిలోల చికెన్ 110 మందికి సరిపెట్టడం సరైంది కాదని వారు విమర్శించారు అదేవిధంగా హాస్టల్లో కరెంటు సమస్యలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది అన్నారు హాస్టల్లో విద్యార్థులకు ఏదైనా అనారోగ్య పరిస్థితి ఎదురైతే అక్కడ పట్టించుకోనికి వార్డెన్ లేక అవస్థలు పడుతున్న పరిస్థితి ఎదురవుతుందన్నారు వెంటనే హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా హాస్టల్లోకి పాములు తేళ్లు రావడంతో విద్యార్థులు భయాందోళన గురవుతున్నారు. వెంటనే అక్కడున్న ప్రాంతాన్ని శుభ్రపరిచి విద్యార్థులు భయాందోళనకు గురవకుండా చూడాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన పాలు అందించకుండా హాస్టల్లోకి కల్తీ ప్యాకెట్ పాలను తీసుకొచ్చి పబ్బం గడుపుతున్న పరిస్థితి ఏర్పడ్డది అన్నారు. అదేవిధంగా హాస్టల్లో ప్రధానమైన సమస్య ఆడపిల్లలకు వాష్ రూమ్ డోర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు ప్రభుత్వం వెంటనే ప్రస్తుతం హాస్టల్లో ఉన్న బాత్రూంలకి అన్ని డోర్లు ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే డీఈఓ స్పందించి హాస్టల్ ని సందర్శించి విద్యార్థుల సమస్యలు నేరుగా తెలుసుకొని పర్యవేక్షణ లోపంగా వ్యవహరిస్తున్న ఎస్ఓ సస్పెండ్ చేయాలన్నారు ప్రభుత్వం చాలీచాలని పైసలతో సంక్షేమ హాస్టల్ అభివృద్ధి చేయడం ఎలా అని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్ నాయకులు ఏసోఫ్,వినయ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ బ్యాంక్ చైర్మన్ ఏకపక్ష,వివక్ష ప్రవర్తన

■ సమావేశాలకు సమాచారం లేదు సబ్ కమిటీల్లో చోటు కల్పించరు ■ ఆస్తుల కొనుగోలు సమాచారమే ఇవ్వరు అదేమం టే చంపుతామని బెదిరింపులు ■ టిడిపిలో యాక్టివ్ గా ఉండడం నేరమా? ■ డైరెక్టర్ కళ్లే నాగేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ జూలై 3:(వార్తా ప్రభ ప్రతినిధి)**గాంధీ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వేమూరు వెంకట్రావు(చిన్ని) తన పట్ల పూర్తిగా వివక్షత వ్యవహరిస్తున్నారని ఆ బ్యాంకు డైరెక్టర్ కళ్లే నాగేశ్వరరావు బుధవారం విడుదల చేసిన ఓ వీడియోలో ఆరోపించారు. తాను తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండటమే ఇందుకు కారణం ఆయన ఆరోపించారు. తాను గతంలో టిడిపి నేత బుద్దా వెంకన్న సహకారంతో గాంధీ కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్గా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. అయితే బ్యాంకు డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే అక్కడ జరిగే కొన్ని విషయాలపై తనకు అనేక అనుమానాలు, సందేహాలు కలిగాయని చెప్పారు. వీటన్నింటిపై జిల్లా సహకార రిజిస్ట్రార్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే తనకు కనీస సమాచారం లేకుండానే విచారణ జరిపిన డిఆర్ వాళ్లకి అనుకూలంగా నివేదిక ఇచ్చారని పేర్కొన్నారు. దీనిని నేను తీవ్రంగా వ్యతిరేకించినట్లు ఆయన తెలిపారు. బ్యాంకులో వివిధ సబ్ కమిటీలకు డైరెక్టర్లకు చోటు కల్పిస్తారని ఆయన తెలిపారు. అందరికీ అవకాశం ఇచ్చినప్పటికీ తనకు మాత్రం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. అదేమంటే నువ్వు తెలుగుదేశం పార్టీ వ్యక్తివి అంటున్నారని నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశారు. బ్యాంకు వరకు డైరెక్ట్ గా వ్యవహరించడం తప్ప బయట రాజకీయాల్లో నాకు నచ్చిన పార్టీ లో తిరిగే హక్కు నాకు ఉందని ఆయన చెప్పారు. నూజివీడు హనుమాన్ జంక్షన్ వంటి చోట్ల బ్యాంకు పేరిట స్థలాలు కొన్నప్పటికీ కనీసం తనకు సమాచారం ఇవ్వడం గానీ, చూపడం గాని లేదన్నారు. అసలు బ్యాంకు సమావేశాలకే తనకు సమాచారం ఇవ్వడం లేదని నాగేశ్వరరావు చెప్పారు. విశాఖపట్నంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న బ్రాంచ్ కి రిజర్వ్ బ్యాంక్ అనుమతి లేకుండానే అద్దెకు తీసుకొని చెల్లించడాన్ని తాను తప్పు పట్టినట్టు ఆయన చెప్పారు. అప్పటినుండి పాలకమండలి సమావేశాలకు తనకు సమాచారం ఇవ్వడం లేదన్నారు. గతంలో తన తల్లి గారైన కళ్ళే సీతారావమ్మ పేరిట బ్యాంకు రుణం తీసుకున్నట్లు, ఆమె మరణం తర్వాత బ్యాంకు అప్పు చెల్లించడంతోపాటు ఆమె మరణానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు బ్యాంకుకు అందజేసినప్పటికీ ఇప్పటివరకు ఇంటిదాస్తావేజులు ఇవ్వడం లేదని తెలిపారు. వీటన్నింటినీ ప్రశ్నిస్తున్నాననే కోపంతో మూడు రోజుల కిందట జరిగిన బ్యాంకు సర్వజన సభలో నేరుగా తనను చంపుతానంటూ చైర్మన్ చిన్ని బహిరంగ హెచ్చరికలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. చైర్మన్ నుంచి తనకు ప్రాణహాని ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని బ్యాంకులో జరుగుతున్న అవకతవకలను సరిదిద్దడంతో పాటు తనకు భద్రత కల్పించాలని ఆయన కోరారు.

# పట్టిసీమ నీటితోనే కృష్ణా డెల్టా సస్యశ్యామలం

■ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



**విజయవాడ పశ్చిమ జులై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పట్టిసీమ నుంచి నీటి విడుదల సందర్భంగా బుధవారం మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు రాష్ట్ర సాగునీటి సంఘాల సారధులు అభినందించారు. కృష్ణానది ఎగువ ప్రాంతం నుంచి సాగునీరు రాని పరిస్థితిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో ఏర్పాటుచేసిన పట్టిసీమ ద్వారానే కృష్ణాడెల్టా సస్యశ్యామలమైనదని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి సూచనల మేరకు కృష్ణా డెల్టా రైతుల నీటి అవసరాలను తీర్చేందుకు పశ్చిమగోదావరి జిల్లా పట్టిసీమ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ నుంచి ఈరోజు ఉదయం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు పంపులను స్విచ్ ఆన్ చేసి గోదావరి జలాలను పోలవరం కుడి ప్రధాన కాలువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామి ఆలయంలో ఈరోజు తెల్లవారుజామున పట్టిసీమ పథకం నిర్విరామంగా కొనసాగాలని, నీటిని త్వరగా విడుదల చేసినందుకు డాక్టర్ నిమ్మల రామానాయుడు పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని తీసుకువెళ్ళి మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నేతృత్వంలో కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్ గుండపనేని శ్రీనివాసరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కవులూరి రాజా చంద్రమౌళి తదితరులు అందచేసి, ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలియజేశారు. ఇదే విషయాన్ని ఈరోజు సాయంత్రం విజయవాడలోని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయంనుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ పట్టిసీమ ద్వారా గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2015 నుంచి 2019 వరకు కృష్ణా డెల్టా పరిధిలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 13 లక్షల ఎకరాల ఆయకట్టులోని వరికి, చేపల చెరువులకు, రొయ్యల చెరువులకు సాగునీరు ఇవ్వటంవలన రైతులకు 45 వేల కోట్ల రూపాయల ఆదాయం రావటమే కాకుండా భారతదేశ జి.డి.పి.లో కృష్ణాజిల్లా 2వ స్థానంలో నిలిచిందని అన్నారు. గత వై.సి.పి. ప్రభుత్వం 2019 నుంచి 2024 మధ్యలో పట్టిసీమను తీవ్ర నిర్లక్ష్యం చేసి కనీసం పంపులను మెయింటెనెన్స్ చేయకుండా గాలికి వదిలేసి గత సీజన్లో కృష్ణానది పైనుంచి అరకొరగా పులిచింతల ప్రాజెక్టులో నిల్వవున్న జలాలను ఖాళీ చేసి అసమర్థ నీటి యాజమాన్యంతో కృష్ణా డెల్టాలోని అవనిగడ్డ, తెనాలి ప్రాంతాలకు కూడా సాగునీరు ఇవ్వలేక సాగిలపడిందని వై.సి.పి. ప్రభుత్వం దిగిపోయేనాటికి పులిచింతలలో అర టిఎంసి. మాత్రమే నీటి నిల్వ ఉండటం దీనికి నిదర్శనమన్నారు. ఈ సంవత్సరం ఆయకట్టుదారులు కోరిన విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జులై 3నే పట్టిసీమ నీటిని కృష్ణా డెల్టాకు విడుదల చెయ్యటం వల్ల వరిపంట నారుమళ్ళకు, వరి వెదజల్లిన రైతులకు మొదటి తడికి ఈ నీరు ఎంతో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

# పిఎస్ సి ఎమ్ ఆర్ కళాశాల జాతీయ స్థాయి హ్యాకథాన్ పోస్టర్ను విద్యాశాఖ మంత్రినారా లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరణ



**విజయవాడ పశ్చిమ జులై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళశాల వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 24 గంటల నిరంతర జాతీయ స్థాయి హ్యాకథాన్ పోస్టర్ను విద్యాశాఖ,ఐటి , మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ సమ్ముఖంగా ఆవిష్కరించడం జరిగింది. విద్యార్థులలోఆవిష్కరణ మరియు ప్రాక్టికల్ లెర్నింగ్ను పెంపొందించడంలో కళాశాల కమిటీ వారి ప్రముఖ ప్రోత్సాహక కార్యక్రమాన్నిమంత్రి ప్రశంసించారు. తన ప్రసంగంలో నారా లోకేష్ , కళాశాల యొక్క సాంకేతిక ప్రాముఖ్యతను మరియుఆవిష్కరణ సంస్కృతిని ప్రోత్సహించడంలో వారి నిస్వాహాయ ప్రయత్నాలను ప్రశంసించారు. ఆగస్టు 30, 2024 న నిర్వహించనున్న ఈ హ్యాకథాన్, ఇంజనీరింగ్, డిప్లొమా, ఆర్ట్స్, సైన్స్, ఆర్కిటెక్చర్, మేనేజ్మెంట్,మెడిసిన్ మరియు ఫార్మసీ విద్యార్థులను పాల్గొనడానికి ఆహ్వానిస్తుంది. ఈ కార్యక్రమం యువ మేధోశక్తులకు వాస్తవ ప్రపంచ సమస్యలకు ఆవిష్కరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ఒక వేదికగా ఉంటుంది, సహకార మరియు లెర్నింగ్ విధానాలను ప్రోత్సహిస్తుంది. హ్యాకథాన్ కోసం నమోదు ప్రక్రియ ఈరోజు ప్రారంభమవుతుంది. విద్యార్థులు ముందుగా నమోదు చేసుకోవడానికి మరియు ఈ హ్యాకథాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆహ్వానిస్తున్నారు. కళశాల జాతీయస్థాయి విద్యార్థుల నుండి ఉత్సాహభరితమైన స్పందనను ఎదురుచూస్తోంది మరియు ఈ కార్యక్రమం నుండి అనేక మార్గదర్శక ఆలోచనలు ఉద్భవిస్తాయని ఆశిస్తోంది. కళాశాల యాజమాన్యం ప్రెసిడెంట్ చలువాది మల్లికార్జునారావు , వైస్ ప్రెసిడెంట్ పొట్టి సురేంద్ర కుమార్ , సెక్రటరీ సి.ఏ. చిట్టా అమర సుదీర్ , జాయింట్ సెక్రటరీ గ్రంధి పవన్ కుమార్ , ట్రెజరర్ కాజా రాఘువయ్య లు ఇట్టువంటి కార్యక్రమాలు చేయడానికి తమ సహాయసహకరాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలియజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ జె లక్ష్మి నారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ పతంజలి శాస్త్రి , డేటా సైన్స్ హెడ్ డాక్టర్ ఎస్ కె అక్బర్ ఈ హ్యాకథాన్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్నారు.

# ఉచిత ఇసుక విధానం పట్ల మంత్రి రవీంద్రకు లారీ ఓనర్స్ నాయకుల అభినందన



**విజయవాడ పశ్చిమ, జూలై 3, (వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 8వ తేది నుండి రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చినందుకు మైనింగ్శాఖ మంత్రి కొల్లు రవీంద్రకి లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు అభినందనలు తెలియచేసారు. బుధవారం మంత్రి రవీంద్రనుమర్యాద పూర్వకంగా కలసిన నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరరావు గంగవరపు మురళి మోహన రావు మాలిశెట్టి శ్రీనివాసరావు, వేమూరితిరుపతిరావు, రావెళ్ల నాగేశ్వరరావు,అల్లు రోశయ్య, రావేళ్ల రమేష్, అంజిరెడ్డి, నాగుల్ మీరా, అడుసుమిల్లి నరేంద్ర తదితరులు మంత్రిరవీంద్రకు కృతజ్ఞతలు తెలియచేసారు. పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న కృషికివారు మంత్రికి తమకృతజ్ఞతలు తెలిపారు. ఉచిత ఇసుక విధానం వల్ల ప్రజలు, ముఖ్యంగా పేదలు సొంతిల్లు కట్టుకునేందుకు మార్గం సులభమయ్యిందని వారు తెలిపారు.

# మైలవరపు దుర్గారావుపై దాడిని ఖండిస్తూ వైసిపి నిరసన



**విజయవాడ పశ్చిమ, జూలై 3, (వార్తా ప్రభ ప్రతినిధి)** వైసీపీ నాయకుడు మైలవరపు దుర్గారావుపై తెలుగుదేశం, జనసేన నాయకుల దాడినినిరసిస్తూ బుధవారం 44వ డివిజన్ చెరువుసెంటర్ వద్ద వైసీపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. చెరువు సెంటర్లో వైసీపీశిలాఫలకం ధ్వంసం చేస్తున్నవారిని అడ్డుకునేందుకు వెళ్లిన 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి భర్త దుర్గారావుపై అక్కడివారు. దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనలో తలపై చేతులపై, కాళ్లపై గాయాలైన దూరావును అంధువులు వెంటనే ఆసుపత్రికి తరలించడంతో వైద్యులు సత్వరచికిత్సను అందచేసారు. ఈనేపధ్యంలో దుర్గారావును మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు వైసీపీ నాయకులు షేక్ ఆసిఫ్, పోతిన మహేష్ తదితరులు అస్పత్రిలో పరామర్శించి దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్చేసారు. ఈ నేపధ్యంలో బుధవారం చెరువుసెంటర్లోచైసీపీనాయకులు అనిఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అక్కడి మహాత్మాగాంధీ విగ్రహానికివినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు దుర్గారావును పరామర్శించారు బాగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు చెరువుసెంటర్లో పికెట్ను ఏర్పాటుచేసారు.

# రైతు బజార్లో ఆగని అక్రమ నిర్మాణం

■ కన్నెత్తి చూడని అధికారులు

■ నాకు ఎలాంటి సంబంధం లేదు– కౌన్సిలర్

**ఇబ్రహీంపట్నం, జూలై 3 (వార్తా ప్రభ ప్రతినిధి):–** స్థానిక రైతు బజారులో కూరగాయల వ్యాపారి షాపును లాక్కుని అక్రమ నిర్మాణం చేస్తున్న పచారి వ్యాపారిపై వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని దుకాణదారులు ఆరోపిస్తున్నారు. స్పందించిన సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎం.సత్యనారాయణ రైతు బజారుకు వెళ్లి అక్కడ జరుగుతున్న నిర్మాణంపై విచారించారు. శాంతిభద్రతల సమస్య ఏర్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ఇటు మార్కెటింగ్ శాఖ, అటు రెవెన్యూ అధికారులు రైతు బజారులో జరుగుతున్న అక్రమాలపై కన్నెత్తి చూడలేదు. దీంతో ఆ శాఖల అధికారులపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైతు బజారులో జరుగుతున్న అక్రమాలపై అనేక ఫిర్యాదులు అందుతుంటే చర్యలు తెలుసుకోవాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందువల్లే ఇక్కడ దుకాణదారులు ఎవరిష్టం వచ్చినట్లు వారు ప్రవర్తిస్తున్నారని అనుకుంటున్నారు. పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించారు. కనీసం నిర్మాణాన్ని ఆపలేకపోయారు. దీంతో



పచారి వ్యాపారి అక్రమ నిర్మాణాన్ని కానిచ్చేస్తున్నాడు. అక్రమ నిర్మాణదారుడికి అధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతు బజారులో అక్రమార్కులను అధికారులే పరోక్షంగా ప్రోత్సహించడంతో అక్రమాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతు బజారులో షాపులను మార్కెటింగ్ శాఖ అధికారులు నిర్మించాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా సొంతంగా నిర్మిస్తున్న పచారీ వ్యాపారిని ఆపలేకపోవడంలో గల అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై రైతు బజారు ఇన్ చార్జి ఎస్టేట్ అధికారి నాగరాజును వివరణ కోరగా పచారి వ్యాపారి తన దుకాణం మార్చుకునేందుకు దరఖాస్తు అందించాడన్నారు. షాపు నిర్మాణంపై ప్రశ్నించగా తన సొంత నిధులతో నిర్మించుకుంటున్నట్లు చెప్పారు. కూరగాయల వ్యాపారికి మరో షాపు కేటాయిస్తామని చెప్పినట్లు వివరించారు. పత్రికల్లో వచ్చిన కథనాలు, రైతు బజారులో జరుగుతున్న వ్యవహారాన్ని ఏడీఈ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

## నాకు ఎలాంటి సంబంధం లేదు- టీడీపీ మహిళా కౌన్సిలర్, ఇబ్రహీంపట్నం

టీడీపీ కౌన్సిలర్ భర్తకు బావ అయిన పచారీ వ్యాపారి అధికార పార్టీ అండతో అక్రమ నిర్మాణం చేస్తున్నట్లు వచ్చిన కథనంపై ఆ మహిళా కౌన్సిలర్ వివరణ ఇచ్చారు. పచారీ వ్యాపారి అక్రమ నిర్మాణంలో తనకు ఎలాంటి సంబంధం లేదని, అసలు అక్రమ నిర్మాణం విషయం తనకు తెలియదన్నారు. దీనిపై అధికారులు విచారించి అక్రమమని తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చన్నారు.

# త్రాగునీటి పైపులైన్లు కోసం తీసిన గోతులు పూడ్చివేత




**విజయవాడ పశ్చిమ జులై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**42వ డివిజన్లో ప్రజలకు ఇబ్బందిగా మారిన గోతుల సమస్యను పశ్చిమ ఎమ్మెల్యేఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవతో పరిష్కరించారు.త్రాగునీటి పైపులైన్లు కోసం తీసిన గోతులను తిరిగి పూడ్చకపోవడంతోప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకువచ్చారు. 42 డివిజన్లో నెలకొన్న సమస్యను మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరికి విన్నవించారు. కార్పొరేషన్ సిబ్బంది త్రాగునీటి పైపులైన్లు వేసే సందర్భంలో తీసిన గోతులను తిరిగి పూడ్చకుండా ఉండటంతోఇటుగా వెళ్లే ప్రయాణికులు, పాద చారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. కార్పొరేషన్ సిబ్బంది తీసిన గోతులను పూడ్చడం తో సమస్య పరిష్కారమైంది. 42 డివిజన్ వాసులు సుజనా చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం సభ్యుని వైద్యానికి ఆర్ధిక చేయూత




**విజయవాడ పశ్చిమ జులై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం విజయవాడ సభ్యుడైన ఎస్ కే కాజా ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం సంఘం వారు సంఘము మరియు సంఘ సభ్యుల నుండి రూ 1.40.000/- ఆర్థిక సహాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు శివ భావనారాయణ ప్రధాన కార్యదర్శి మందరపు పోతులూరి ఆచారి కోశాధికారి ఎస్ కే సలీం ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళాబత్తుల భాస్కరరావు వర్కింగ్ కోశాధికారి అవ్వరు బుల్లబ్బాయి ఉపాధ్యక్షులు రవికుమార్ టేకి రామకృష్ణ మరియు బాలు మరియు ముంతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వార్తాప్రభ కథనానికి అనూహ్య స్పందన

- విద్యుత్ హెల్పర్ల నిర్లక్ష్యం- విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నేలపాలు.
- పై కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు
- రెండు సంవత్సరాల నుండి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఇక్కడే ఉంది...బిజెపి బాలయ్య నాయుడు

**చేజర్ల జులై 03 (వార్తాప్రభ)** మండలంలోని మాముదూరు గ్రామ విద్యుత్తు లైన్ కి సంబంధించిన లక్ష రూపాయలు విలువ చేసే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఆ గ్రామ విద్యుత్తు హెల్పర్ల నిర్లక్ష్యం వలన నేలపాలయ్యింది. అలాగే ఆ గ్రామంలో పట్టపగలే వీధి లైట్లు వెలుగుతుండడం గమనార్హం. మండల విద్యుత్ శాఖ అధికారి చొరవ తీసుకొని పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు పగలు వెలగకుండా విద్యుత్తుని ఆదా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే లక్ష రూపాయలు విలువ గలిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అక్కడ నుండి సబ్ స్టేషన్ కి తరలించే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారని వార్తాప్రభ పత్రికలో మంగళవారం విద్యుత్ హెల్పర్ల నిర్లక్ష్యం-విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నేలపాలు అనే కథనాన్ని ప్రచురించడం జరిగినది. ఈ కథనానికి స్పందించిన చేజర్ల మండలం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అధికారి ఉడతామన్మధరావు వెంటనే లక్ష రూపాయలు విలువ కలిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను అక్కడనుండి స్థానిక సబ్ స్టేషన్ కి తరలించడం జరిగినది అలాగే పట్టపగలే విద్యుత్ స్ట్రీట్ లైట్స్ నిరంతరాయంగా వెలుగుతూనే ఉన్నాయని ప్రచురిస్తే ప్రచురించిన కొన్ని గంటలలోనే ఆ గ్రామంలో విద్యుత్ హెల్పర్ల తో అసిస్టెంట్ ఇంజనీరు మన్మధరావు పట్టపగలు విద్యుత్ లైట్లు వెలగకుండా చర్యలు తీసుకోవడం జరిగినది. ఆ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ ని విద్యుత్ అధికారులు తరలించడంతో పాటు విద్యుత్ వీధిలైట్లు పట్టపగలే వెలగకుండా చర్యలు తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమస్యను గ్రామస్తులు వార్తాప్రభ పాత్రికేయుడుకి విన్నవించు కోగానే వార్తాప్రభ ప్రచురించడంతో వార్తాప్రభ కథనాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఇలాంటి పత్రికలు ప్రజల సమస్యలను అధికారుల ముందు నుంచి సత్వరమే పరిష్కార మార్గాన్ని చూపెడుతున్నందుకు అభినందిస్తున్నారు. ఆ గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు కుంకు బాలయ్య నాయుడు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఇదే ట్రాన్స్ఫార్మర్ ఇక్కడ పడి ఉండటం వలన విద్యుత్తు ఆదా చాలా నష్టం జరిగిందని ఇదే పని రెండు సంవత్సరాల క్రితమే చేసి ఉంటే ఎంతో విద్యుత్తు ఆదాయేదని దీనిమీద విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం చేశారని తెలిపారు.







# అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్.

- 8 నెలలు గెలుస్తున్నాయి తక్షణమే అమలు చేయండి
- బిజెపి నేత రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ల నేతృత్వంలో బిజెపి మహిళా మహిళా మోర్చా నాయకురాళ్ళ డిమాండ్



**శేరిలింగంపల్లి,జూలై 3 (వార్తాప్రభ):** బిజెపి మహిళా మోర్చా నాయకురాళ్ళు వరలక్ష్మి, మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి, స్రవంతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఇచ్చిన హామీలు ఇచ్చి సరిగ్గా ఎనిమిది నెలలు పూర్తవుతుందనీ, అయ్యిన ఇప్పటివరకు హామీలు ఏమీ కూడా అమలు చేయడం లేదని స్థానిక కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ , గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మార్వో వెంకటారెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి వారి యొక్క మేనిఫెస్టోలో ఎన్నో అమలు కాని హామీలను ప్రకటించి గద్దెనికి పాలయాపన చేస్తున్నారని,పార్టీ ఫిరాయింపుల పై ఉన్న శ్రద్ధ పాలనపై లేదని ఎద్దేవా చేశారు మహిళలకు ఇస్తానన్న మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 రూపాయలు నవవధువు కు ఇస్తానన్న తులం బంగారం 18 సంవత్సరాలు నిండి కాలేజీ కి వెళ్ళే ప్రతి ఆడపిల్లకు ఇస్తానన్న స్కూటీలు విద్యార్థులకు ఇస్తానన్న ఐదు లక్షల విద్యార్థి హామి కార్డులు మహిళలకు ఇస్తానన్న 4000 వేల పెన్షన్ బకాయిలతో సహా చెల్లిస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ తరపున స్థానిక ఎమ్మార్వో కి విన్నవిస్తూ ఇలా అమలు కాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా మా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణయాదవ్,హనుమంతు నాయక్,రాజు శెట్టి, ఆంజనేయులు సాగర్, తిరుపతి,రమేష్,కవితా బాయ్, మౌనిక,హేమ,రాణి, సీమ మొదలగువారు పాల్గొన్నారు.

# స్థానిక పౌరులకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేయండి

- అధికారులకు కార్పొరేటర్ రాగం నాగేంద్రర్ యాదవ్ ఆదేశం



**శేరిలింగంపల్లి,జూలై 3 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్, ఇందిరా నగర్ లో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ ని స్థానిక నాయకులు శాలువాతో సత్కరించారు. పాదయాత్రల ద్వారా ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..డివిజన్ లోని బస్తీలలో మౌలిక



సదుపాయాల కల్పన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇప్పటికే దాదాపుగా పూర్తవ్వగా, మిగిలిన బస్తీలలో అధునాతన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. స్థానిక వాసులకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ఆఫ్జల్,సయ్యద్ నయీమ్, గోపాల్ యాదవ్,షఫీక్ అహ్మద్,రాజన్,వెంకటేష్, ప్రసాద్,నరేష్,ముకేష్ సింగ్, వేణు,నారాయణ,రామి రెడ్డి, నర్సింగ్ రావు,సుబ్రహ్మణ్యేశ్వర రావు,నీరజ రాణి,రెడ్డి, సింగ్, రామ్,సత్తర్,రమేష్, కశిం, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసిన సి.ఎం. రేవంత్ రెడ్డి

**గత పది సంవత్సరాలు నియంత పరిపాలన చేసిన కెసిఆర్, మళ్లీ అధికారానికి వచ్చే ప్రసక్తే లేదు - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి,జూలై 3 (వార్తాప్రభ):**ఎక్కడ నెగ్గాలో ఎక్కడ తగ్గాలో ఎక్కడ ఒదిగి ఉండాలో తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. బుధవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పీసీసీ ప్రధాన కార్యదర్శి కైలాష్ నేత, స్పోక్స్ పర్సన్ శ్రీకాంత్ యాదవ్, సెక్రటరీ అల్లం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కెసిఆర్ ఫార్మ్ హౌస్ లో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందని, 15 ఏళ్ళు అధికారంలో ఉ ంటుందని, కాంగ్రెస్ ఆరు నెలల పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని మాట్లాడిన మాటలను సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మళ్ళీ 15 ఏండ్లు అధికారం మాదే అని కేసీఆర్ పగటి కలలు కంటున్నాడని, 15 ఏండ్లు కాదు దేవుడు దిగి వచ్చిన మళ్ళీ కేసీఆర్ అధికారం లోకి రాదని అన్నారు. ఏమి చూసి మళ్ళీ మీకు అధికారం ఇవ్వాలి, నాలుగు కోట్ల మంది ప్రజలు ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టారని మీకు అధికారం ఇవ్వాలా, ఏడు లక్షల కోట్లు అప్పులు చేశారని మీకు అధికారం ఇవ్వాలా లేక ఫోన్ ట్యాపింగ్ చేశారని మీకు అధికారం ఇవ్వాలా అని కేసీఆర్ ని ప్రశ్నించారు. పామ్ హౌస్ లో పడుకోని మాట్లాడితే సరిపోదని, కేసీఆర్ తమ ఎమ్మెల్యేలను చేజారి పోకుండా ఉండటానికి ఎత్తు గడ వేస్తున్నాడని అన్నారు. అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించింది, రాష్ట్రాన్ని డ్రగ్స్ రాష్ట్రంగా మార్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని విమర్శించారు. వారంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎవ్వరు మిగలరు అందరూ కాంగ్రెస్ లోకి వస్తారని, తెలంగాణ లో బీఆర్ ఎస్ పార్టీ ది ముగిసిన అధ్యాయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం దిశగా ముందుకు వెళుతున్నారని, ఆరు నెలల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని అన్నారు.

# ఘనంగా బిఎస్సార్ జన్మదిన వేడుకలు

- మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని

**మండవల్లి జులై 3 (వార్తా ప్రభ)** అఖిలభారత యాదవ యువజన సంఘం అధ్యక్షులు,ఆక్వా ట్రేడర్స్ అధినేత, దినేష్ ఇన్ఫ్రా మేనేజింగ్ పార్టనర్ బూరుబోయిన శ్రీనివాసరావు (బిఎస్ఆర్) జన్మదిన వేడుకలు కైకలూరు నియోజకవర్గంలో అట్టహాసంగా జరిగాయి. ప్రథమంగా మండలంలోని లోకుమూడి దత్తాశ్రమం నందు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కైకలూరు వారి ఆధ్వర్యంలో బిఎస్సార్ సౌజన్యంతో జన్మదిన వేడుకలలో భాగంగా ఉచిత వైద్య శిబిరం, స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఎస్సార్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని పేదలకు ఉచిత వైద్య శిబిరం, మరోపక్క అన్నా క్యాంటీన్ దాతగా నిలవడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అందరి బాధ్యతని గుర్తు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో వివిధ భాగాలలో చేస్తున్న 11 మంది డాక్టర్లు 400 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయగా 35 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సాయంత్రం బిఎస్ఆర్ కార్యాలయం నందు ఆయన పుట్టినరోజు వేడుకలను అభిమానులు మధ్య కోలహలంగా జరుపుకున్నారు.





# నూతన సీఐ ముత్తు కు శుభాకాంక్షలు తెలిపిన అసోసియేషన్ సభ్యులు




**కూకట్ పల్లి,జూలై 3 (వార్తాప్రభ):**కూకట్ పల్లి పోలీసు స్టేషన్ ఇటీవల నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా భాధ్యత లు స్వీకరించిన కొత్తపల్లి ముత్తు ను బుధవారం రెయిన్బో విష్టాస్ రాక్ గార్డెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అధ్యక్షులు బండి మధుసూదనరెడ్డి, మరియు సంఘ సభ్యులు రామ్, ప్రమోద్ రెడ్డి, ప్రసాద్, శ్రీపాద్, పూసపాటి దీప్తి లు సీఐ ముత్తును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో అసోసియేషన్ లు, కాలనీ సంక్షేమ సంఘాల వారు పోలీసులకు సహకరించాలని సూచించారు.

# కన్నెర్ర చేస్తూ టీబీజీకేఎస్ నిరసనబాట..!!

- బొగ్గు వేలంపై ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం
- కార్మికులకు న్యాయం చేయని ప్రభుత్వాలు అవసరమా?
- బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలి
- మిరియాల రాజిరెడ్డి, టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 3 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో కన్నెర్ర చేస్తూ టీబీజీకేఎస్ నిరసనబాట పట్టింది. బుధవారం సాయంత్రం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బొగ్గుబాకుల వేలాన్ని నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మిరియాల రాజిరెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఒక మాట, ఎన్నికల తర్వాత ఒక మాట మాట్లాడే బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోసం ఏనాడు పనిచేయలేదని తీవ్రంగా విరుచుకుపడ్డారు. సింగరేణి కార్మికుల ఉసురు తప్పక తగులుతుందని హెచ్చరించారు. కార్మికులకు న్యాయం చేయని ప్రభుత్వాలు అవసరమా? అని ప్రశ్నించారు. బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలి అని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు మాదాసి రామ్మూర్తి, నూనె కొమురయ్య, శ్రీనివాసరావు, శేషగిరి, వాసర్ల జోసెఫ్, మల్లేష్, సంపత్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నటసార్వభౌమ స్వర్గీయ ఎస్వీ రంగారావు కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ జులై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నటసార్వభౌమ దివంగత ఎస్ వి రంగారావు జయంతి సందర్భంగా జనసేన పార్టీ నాయకులు తిరుపతి అనూష సురేష్ బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ సినిమా, నాటక రంగంలో ఎలాంటి పాత్ర చేయాలన్న సింగల్ టేక్ లో చేయగల మహా నాయకుడు స్వర్గీయ ఎస్వీ రంగారావు లాంటి మహోన్నతమైన వ్యక్తి జయంతి వేడుకల్లో తాను పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో దాసి రామ్మోహన్, ఆదిత్య రెడ్డి, గణేష్, మణికంఠ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# స్కేటింగ్ పోటీలలో కేబీఎన్ విద్యార్థికి బంగారు పతకం



**విజయవాడ పశ్చిమ జులై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకరపర్తి భావనారాయణ కళాశాల విద్యార్థి సిహెచ్ రత్నరాజ్ రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో బంగారు పతకాన్ని పొందినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తెలిపారు. ఇటీవల కాకినాడలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో బంగారు పతకాలను సాధించాడని ఆయన పేర్కొన్నారు. వరుసగా 2000. 3000. ఐదు వేల మీటర్ల స్కేటింగ్ పోటీలలో రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలను సాధించడం జరిగినదని తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థిని, అతనిని ప్రోత్సహించిన కళాశాల క్రీడా విభాధిపతి డీ హేమచంద్రరావుని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనికుంట్ల శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్స్ా డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, డాక్టర్ కే రామకృష్ణ ఇతర అధ్యాపకులు అభినందించినట్లు ఆయన పేర్కొన్నారు.

# వీ క్యూబ్ మరో ముందడుగు...



**హనుమాన్ జంక్షన్,జూలై 3 (వార్తాప్రభ) :** వీ క్యూబ్ ఫౌండేషన్ సేవ చేయడంలో. మరో ముందడుగు వేసింది. గత సంవత్సరం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వస్తున్న వీ క్యూబ్ ఫౌండేషన్. ఈరోజు బాపులపాడు మండలం ,ఆరుగొలను గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో 3,4,5 తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగినది. ప్రధానోపాధ్యాయులు టి. దుర్గాప్రసాద్ గారు, వీ క్యూబ్ ఫౌండేషన్ ఫౌండర్స్ పి. వీర రాఘవులు, ఎం .అంకాల రావు చేతుల మీదుగా బాల బాలికలకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు వీ క్యూబ్ ఫౌండేషన్ మెంబర్స్ పాల్గొనడం జరిగినది.

# నూటికో కోటికో ఒక్కడు ఎన్ ఆర్ ఐ గిరి వల్లభనేని



**విస్సన్నపేట,జూలై 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న అయ్యప్ప స్వామి పూజ పీఠం అభివృద్ధి కొరకు ఎన్ఆర్ఐ గిరి వల్లభనేని మూడు లక్షల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వామి ఓలేటి దుర్గారావు ఆయనకు పట్టు శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు. అనంతరం గురుస్వామి మాట్లాడుతూ నూటికో కోటికో ఒక్కరు తమ్ముడు గిరి లాంటి వాళ్ళు ఉంటారని ఆయనను ఆయన కుటుంబాన్ని సర్వకాల సర్వవస్థలందు స్వామి అయ్యప్ప ఆయురారోగ్యాలు ఆనందాన్ని సర్వదా అందించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాయల సుబ్బారావు శ్రీ శ్రీ పూర్ణచంద్రారెడ్డి, వార్డ్ మెంబర్ పవన్ సతీష్ తెలుగు యువత సీనియర్ నాయకులు వంశీ ముత్తం శెట్టి, మెకానిక్ ప్రసాద్ టెలికం విశ్రాంత ఉద్యోగి గోపాల్ లు పాల్గొన్నారు.

# ప్రజలకు సురక్షితమైన నీరు అందించండి

● మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవ స్వామి



**ఎమ్మిగనూరు,జూలై 3 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో నందవరం గ్రామంలో ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నందవరం గ్రామంలో త్రాగునీరు పరిష్కరించాలని తిమ్మారెడ్డి కుంట పూల చింత గురు రాఘవేంద్ర ప్రాజెక్టును అధికారులతో సందర్శించి త్వరితగతిన మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని త్వరితగతిన పనులు మొదలుపెట్టాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవ స్వామి ప్రజలకు మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి యాడి ఈశ్వరయ్య, ఏఈ వెంకట్ రాములు పంచాయతీ సెక్రెటరీ రామారావు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లవల్లి పారిశ్రామికవాడలో సమస్యలు పరిష్కరించండి :మంత్రి భారత్





**హనుమాన్ జంక్షన్,జూలై 3 (వార్తాప్రభ) :** మల్లవల్లి పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్ అధికారులు ఆదేశించారు. బుధవారం ఉదయం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి మలవల్లి పరిశ్రమ వాడలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా విసి. న్యూట్రి ఫుడ్స్, మోహన్ స్పిన్ టెక్స్ పరిశ్రమలను సందర్శించి , ఇక్కడ తయారవుతున్న ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి భరత్ అధికారులు పరిశ్రమకు వాడాలని పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ మల్లవల్లి పారిశ్రామిక వాడలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలుగుతున్నాయని వాటిని సరిచేయాలని అధికారులు ఆదేసించారు. పరిశ్రమల మనుగడకు విద్యుత్ సౌకర్యం ముఖ్యమని అవాంతరాలు లేకుండా విద్యుత్ అందించాలని ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సహకారంతో భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పారిశ్రామికవాడ లో గత ప్రభుత్వం పెంచిన భూముల ధరలు తగ్గించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ నీటి సమస్య పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి కట్టుబడి ఉందని చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్ కి తాము కూడా కష్టపడి పనిచేస్తే పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అమెరికాలో వుద్యోగం చేస్తున్న వంశీకృష్ణ, తన సోదరుడు చైతన్యతో కలిసి ఇక్కడ విసి న్యూట్రి ఫుడ్స్ పరిశ్రమను ఏర్పాటు చేసి వెయ్యిమందికి ఉద్యోగాలు ఇచ్చారని వారిని అభినందించారు. విద్యావంతుడైన యార్లగడ్డ వెంకట్రావును ఎమ్మెల్యేగా ఎన్నుకోవటం నియోజకవర్గం ప్రజల అదృష్టంగా పేర్కొన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా మల్లవల్లి పారిశ్రామికవాడను తీర్చిదిద్దుతాం అన్నారు. ఇక్కడ 20 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ నెల రోజులు కాలంలో ఇప్పటికే పారిశ్రామికవేత్తలతో,ఏపీఐఐసీ అధికారులతో నాలుగు సార్లు సమావేశం అయ్యానని పారిశ్రామికవేత్తల సమస్యల్ని తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. మల్లవల్లి పారిశ్రామికవాడ, వీరపనేనిగూడెం పారిశ్రామికవాడల్ని పరిశీలించాలని మంత్రి భరత్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ఈ పర్యటనకు వచ్చినట్లు చెప్పారు. ఇక్కడ నెలకొన్న సమస్యలకు పారిశ్రామికవేత్తలతో కలిసి తగుపరిష్కార మార్గాలను వెతికి పూర్తి వివరాలతో తన వద్దకు రావాలని అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారం కోసం అవసరం అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందితేనే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించగలమన్నారు. మంత్రి, ఎమ్మెల్యే వెళ్లిపోయిన తరువాత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఇక్కడ సమస్యలు వేగవంతంగా పరిష్కరించేందుకు రెవెన్యూ, పంచాయితీ, పోలీస్, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షాసమావేశం నిర్విహించారు.

# సత్యగిరి కొండపై వేద పాఠశాల విద్యార్థులకు అస్వస్థత....



**అన్నవరం,జూలై 3 (వార్తాప్రభ) :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంనలో నిర్వహిస్తున్న వేదపాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదిహేను మంది విద్యార్థులలో ఆరుగురు విద్యార్థులు ఒకేసారి అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయాన్ని గమనించిన సిబ్బంది వెంటనే దేవస్థానం అధికారులకు సమాచారం అందించారు. దీంతో అధికారులు హుటాహుటిన దేవస్థానం హాస్పిటల్ డాక్టర్ తో కొండపైనే వైద్య సేవలు అందిస్తున్నారు. విద్యార్థులను పరీక్షించిన డాక్టర్ విద్యార్థులకు " దయేరియా " వ్యాది లక్షణాలు ఉన్నట్లు గుర్తించి తగిన చికత్స అందిస్తున్నారు.

# బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర రెడ్డికు ఘన సన్మానం



**ఎమ్మిగనూరు,జూలై 3 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి నీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డిఎల్ఓ కరణం గురు రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో పట్టణంలోని బ్రహ్మణులందరు కలసి శాసన సభ్యులు బి.వి జయనాగేశ్వర రెడ్డికు తన నివాసంలో పూలమాలలు, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం భారీగా బాణాసంచా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డిఎల్ఓ కరణం గురు రాఘవేంద్రరావుతో పాటు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రఘునందన్, బ్రాహ్మణ సంఘం కార్యదర్శి వాసుదేవాచార్ నరహరి శాస్త్రి, గాయత్రీ దేవాలయం అర్చకులు మరియు అనిల్ స్వామి, పవన్ స్వామి గాయత్రి దేవాలయం ఇంచార్జ్ దత్తాత్రేయ శర్మ ,రైస్ మిల్ మూర్తి, మణికంఠ స్వామి, శివ, మణి స్వామి జ్యోతిష్య విద్వంసులు మూర్తి స్వామి, మురళి అనంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాలకు మోసపోవద్దు - నందవరం ఎస్సై తిమ్మయ్య



**నందవరం,జూలై 3 (వార్తాప్రభ) :** నందవరం మండలం నందవరం ఎస్సై తిమ్మయ్య ఆన్లైన్ మోసాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే బహిరంగంగా మద్యం సేవిస్తే భారి జరిమానాతో పాటు జైలు శిక్ష పడుతుందని వారు ప్రజలకు తెలిపారు

# జాకబ్ మెమోరియల్ సేవలు అభినందనీయం -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూలై 3 (వార్తాప్రభ) :** లవ్ అండ్ కంపాషన్ మినిస్ట్రీస్ వేశపోగు జాకబ్ వె-ంమోరియల్ చర్చ్ వేశపోగు జాక్ టీమ్, జాక్ బ్రెంట్ రాయ్, రేవ పాస్టర్ వేశపోగు విజయ-ంబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్, స్టడీ మెటిరియల్ అందజేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం స్థానిక గుడ్‌మెన్‌పేటలోని లవ్ అండ్ కంపాషన్ మినిస్ట్రీస్ వేశపోగు జాకబ్ మెమోరియల్ చర్చ్ అవరణలో విద్యార్థులకు ఉచితంగా నోట్స్ బుక్స్ స్టడీ మెటిరియల్ లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు పెద్దు శ్రీకాంత్‌ల చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దేవుని కృపవల్ల చర్చి అధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అందులో కుష్టి వ్యాధిగ్రస్తులకు వస్తువులు పంపిణీ, ఏజెన్సీలో ఉన్న ట్రైబల్ ప్రజలకు దుస్తులు, ఆహర వస్తువులు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 10న దేశవ్యాప్తంగా జరిగే డిమాండ్స్ డే ని జయప్రదం చేయండి



**అమలాపురం,జూలై 3 (వార్తాప్రభ) :** జులై 3 న అమలాపురం సిఐటియు కార్యాలయం వద్ద జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జి.దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, కోశాధికారి కృష్ణవేణి మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. నూకల బలరాం మాట్లాడుతూ లోక్ సభ, ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరిగి కేంద్రంలో రాష్ట్రంలో నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కేంద్రంలో, రాష్ట్రంలో గత ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా పనిచేశారనీ, ప్రజలు కేంద్రంలోని బిజెపికి బలాన్ని బాగా తగ్గించారనీ, గత ఐదేళ్లు జరిగిన కార్మిక కర్షక ఉద్యమాల పోరాటాల ఫలితంగానే బిజెపి ఎంపీ స్థానాలు తగ్గాయని, చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లు కేంద్రంలో బిజెపి ఇతరుల మద్దతు ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి వచ్చిందని, కేంద్రంలో అధికారులకు వచ్చిన బిజెపి తన పాత విధానాల్ని కొనసాగించడానికి చేయించుకుందని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ ఇప్పుడే చేయము అంటూనే ఒక పక్కన క్యాబినెట్ మంత్రి కిషన్ రెడ్డితో ప్రైవేటికరణ తప్పదని మాట్లాడిస్తున్నారని అన్నారు. ఎన్నికల అనంతరం లేబర్ కోడ్ లను అమలు చేసే ఉత్తర్వులను జారీ చేయడానికి సిద్ధపడుతున్నది అని తెలుస్తుంది. లేబర్ కోడలు అమలు జరిగితే ఉన్న చట్టాల సారమంతా పోతుందని సమ్మెలు చేయడం కూడా సాధ్యం కాదని, పని వేళాలు పెంచడం, ఉన్న హక్కులు తొలగించడం, జీతాలు పెంచకపోవడం, నిర్బంధాన్ని తీవ్రతను చేయటం యాజమాన్యానికి తేలిక అవుతుంది అన్నారు.దీనికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లు అమలు చేయరాదని హెచ్చరించడానికి, కార్మిక హక్కులను సాధించడానికి డిమాండ్స్ డే ని జయప్రదం చేయాలి. పార్లమెంట్లోనూ,బయట కార్మిక వర్గం పోరాటానికి ఇది అనుకూలమైన సమయం దానికి సిద్ధపడాలని కార్మిక వర్గానికి సిఐటియుగా పిలుపునిచ్చారు.

# పాలకొల్లులో ఆక్వా రైతుల మహాసభ



**పాలకొల్లు,జూలై 3 (వార్తాప్రభ) :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు SSS కళ్యాణ మండపంలో ఆక్వా రైతులు మహాసభ నిర్వహించారు జిల్లా నలుమూలల నుండి కాక పక్క జిల్లా నుండి కూడా ఆక్వా రైతులు పెద్ద ఎత్తున ఈ మహాసభకు హాజరయ్యారు కాస్మో క్లబ్ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు ఆధ్వర్యంలో క్షీరా రామ ఆక్వా రైతుల సదస్సు చాలా ఘనంగా జరిగింది రైతులు సాగులో పడుతున్న కష్టాలు నష్టాలు గురించే కాకుండా ఆక్వా సాగు ఏ విధంగా చేయాలి ఆక్వా సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎవరికైనా కష్టం ఎదురైతే ఏ ఏ డిపార్ట్మెంట్లు కలవాలి హేచరీలు షాపులు ఆక్వా ఫీడ్ తయారీదారు నుండి ఎదు-రయ్యే సమస్యలు కొనుగోలు చేసే ఎక్స్ ఎక్స్పోర్టర్ నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి గురించి చాలామంది ఆక్వా రైతులు సుదీర్ఘ ప్రసంగాలు చేశారు ఆక్వా రైతు సదస్సులు గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడిన ఇబ్బందులు ప్రస్తుత ప్రభుత్వంలో ఉండవని ఆక్వా గురించి సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు మంత్రి అచ్చం నాయుడు దృష్టికి తీసుకెళ్తావని ఆక్వా రైతులు పడుతున్న ఇబ్బందులు గురించి ప్రభుత్వంతో చర్చిస్తామని రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని గాంధీ భగవాన్ రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో సుబ్బరాజు వీరవల్ల చంద్రశేఖర్ తదితర ఆక్వా రైతులు నాయకులు పాల్గొన్నారు

# భర్తను హత్య చేసిన భార్య..



**కృత్తివెన్ను,జూలై 3 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం చిన్న తుమ్మిడి గ్రామంలో రాత్రి 11 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. భార్యాభర్తల కి మధ్య ఏర్పడిన ఘర్షణలో క్షణిక ఆవేశంలో భార్య తన భర్తని హతమార్చింది. వివరాల్లోకి వెళితే గుసిమి అప్పారావు(30) తన మేనమామ కుమార్తె కీర్తన కి 9 సంవత్సరాల క్రితం పెళ్లి జరిగినది వీరికి ఏడు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. హత్య కాబడిన వ్యక్తి తండ్రి తాతారావు ఇచ్చిన సమాచారం మేరకు రాత్రి 11 గంటల సమయంలో తన కోడలు కీర్తన తన దగ్గరకు వచ్చి మీ అబ్బాయి పడిపోయాడు లేవట్లేదు అని చెప్పింది. సంఘటన స్థలంలోకి వెళ్లి చూడగా తన కుమారుడు రక్తమడుగుల్లో ఉన్నాడని వెంటనే గ్రామ పెద్ద అయినటువంటి బొల్లా హరిబాబు కి సమాచారం అందించగా హరిబాబు వెంటనే 108కి సమాచారం అందించగా 108 సిబ్బంది వచ్చి అప్పారావు అప్పటికే చనిపోయినట్టుగా నిర్ధారించారు. వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయగా పోలీసులు అక్కడికి చేరుకొని హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి విచారణ మొదలుపెట్టారు . హత్య చేయటానికి ఉపయోగించిన ఆయుధాన్ని( స్క్రూ డ్రైవర్) ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుని భార్య కీర్తన తనే స్క్రూ డ్రైవర్ ని ఆయుధంగా వాడుకుని మెడపై గాయపరిచి హత్య చేసినట్లుగా పోలీసులు ముందు అంగీకరించింది. బంటుమిల్లి ఎస్ఐ వాసు, సిపి కె.నాగేంద్ర ప్రసాద్, గ్రామ విఆర్ఓ మరియు పోలీసుల సమక్షంలో క్లూస్ టీం వేలిముద్రలు, బ్లడ్ శాంపిల్స్ సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి అప్పారావు సోదరి తెర్లాపు అచ్చమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న బంటుమిల్లి పోలీసులు.

# జూలై 7న అక్షర యోధుడు రామోజీరావుకు నివాళులు అర్పిద్దాం

●శాసనమండలి సభ్యులు లక్ష్మణరావు పిలుపు




**గుంటూరు, జూలై 3 (వార్తాప్రభ) :** అక్షర యోధుడు కీర్తిశేషులు రామోజీరావు గారి సంస్మరణ సభ ఈనెల 7వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే సభకు హాజరై నివాళులు అర్పిద్దామని శాసనమండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. జన చైతన్య వేదిక మరియు ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీన జన చైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో శాసనమండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు తోపాటు మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ కార్యదర్శి పి. రామచంద్ర రాజు, ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్, ప్రవేట్ విద్యాసంస్థల రాష్ట్ర కో చైర్మన్ మేకల రవీంద్రబాబు, మానవత వ్యవస్థాపక కార్యదర్శి రమణబాబు తదితరులు ప్రసంగించారు. శాసన మండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ రామోజీరావు కృష్ణా జిల్లాలోని పెదపారుపూడి గ్రామంలో సామాన్యమైన రైతు కుటుంబంలో జన్మించి, అంచలంచలగా ఎదిగి, 25 వేల మందికి ప్రత్యక్షముగాను, మరో 25 వేల మందికి పరోక్షముగా ఉపాధి కల్పించిన ధన్యజీవి రామోజీరావు అని అన్నారు. ప్రపంచంలోనే అరుదైన ఫిల్మ్ సిటీ గా రామోజీ ఫిల్మ్ సిటీ ని నిర్వహించటం స్లాఘ నీయమన్నారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ పద్మ విభూషణ్ రామోజీరావు తెలుగుజాతికి, తెలుగు భాషకు చేసిన కృషి అమోఘమైనది అని తెలిపారు. అన్నదాత పత్రిక ద్వారా వ్యవసాయ రంగంలో వినూత్నమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. రామోజీ సంస్మరణ సభకు ఆహ్వాన సంఘ అధ్యక్షులు, జన చైతన్య సభ అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రామోజీరావు తాను నమ్మిన ఆశయాలను, గమ్యాలను సాధించడానికి, నిబద్ధతతో, నిజాయితీతో మహోన్నతమైన కృషిచేసిన మహనీయులు రామోజీరావు తెలుగు ప్రజలకు రోల్ మోడల్ అని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ, సామాజిక సమస్యలపై నిరంతరం అక్షర యోధుడుగా పోరాడి, ప్రజా విజయాన్ని ఆస్వాదించి ,తుది శ్వాస వీడినారని, తెలుగు ప్రజల విజయాన్ని రామోజీరావు చివరి రోజులలో వారితో పంచుకోవటం నాకు ఆనందముగా ఉందన్నారు. 1990లో జన విజ్ఞాన వేదిక నిర్వహించిన సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమానికి రామోజీరావు అందించిన తోడ్పాటును గుర్తు చేసుకున్నారు. ప్రముఖ విద్యావేత్తలు కన్నా మాస్టారు, మేకల రవీంద్రబాబు లు ప్రసంగిస్తూ గుంటూరు నగరం లోని, గుంటూరు జిల్లాలోని ఉపాధ్యాయులు జులై 7వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే రామోజీరావు సంస్మరణ సభలో అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించాలని కోరారు.

# బోధన నైపుణ్యానికి నూతన పద్ధతులు తోడ్పడుతాయి

● టీచ్ టూల్ తో మెరుగైన బోధన ● శిక్షణను ఇస్తున్న ఎస్ సి ఈ ఆర్ టి రాష్ట్ర పరిశీలకులు శారదా దేవి



**ఎమ్మిగనూరు,జూలై 3 (వార్తాప్రభ) :** బోధన నైపుణ్యానికి నూతన పద్ధతులు ఎంతో తోడ్పడుతాయని ఎస్ సి ఈ ఆర్ టి రాష్ట్ర పరిశీలకులు వి శారదా దేవి పేర్కొన్నారు. బుధవారం ఏపీ సాల్ట్ (స్ట్రెంథెనింగ్ ఆంధ్రస్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్) లో భాగంగా వరల్డ్ బ్యాంక్ డిజైన్ చేసిన టీచ్ టూల్ ఉపాధ్యాయులను అబ్జర్వర్ గా మార్చే శిక్షణ ను 9 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. మన కర్నూలు జిల్లాలో 4 కేంద్రాలలో దాదాపు 500 అబ్జర్వర్స్ కు శిక్షణ జరుగుతున్నది తెలిపారు. ఈ కార్యక్రమం వలన మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు అభివృద్ధిపరిచేందుకు టీచ్ టూల్ అబ్జర్వేషన్ ద్వారా ఉపాధ్యాయుల బోధన పద్ధతులను అధ్యయనం చేసేందుకు ఈ తొమ్మిది రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు బోధనా పద్ధతులలో నూతన మార్పులు వస్తాయని రాష్ట్ర పరిశీలకులు వి. శారద దేవి తెలిపారు . మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు సి ఆర్ ఎం టి లకు స్లాట్ ప్రోగ్రామ్ భాగంగా టీచ్ టూల్స్ పై శిక్షణా కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభమైనట్లు, సమగ్ర శిక్ష, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ రఫీ,కోర్సు డైరెక్టర్, రమేష్ నాయుడు తెలిపారు. ఏపీ సమగ్ర శిక్ష, ఎస్ సి ఈ ఆర్ టి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ ఈ నెల 1 వ తేది నుంచి 10 వ తేదీ వరకు.. 9 రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. ఈ శిక్షణకు రాష్ట్ర పరిశీలకులుగా వ్యవహరిస్తున్న వి శారదా దేవి జిల్లా సమన్వయకర్త షహీర. కార్యక్రమం 3 వ రోజున శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు . ఎమ్మిగనూరు, మంత్రాలయం, గోనెగండ్ల, నందవరం, పెద్దకడబూరుమండలాల పరధిలోని ఎంపిక చేయబడిన ఉపాధ్యాయులు శిక్షణలో తప్పక భాగస్వాములు కావాలని,తద్వారా 5 మండలాల పరధిలో 95 మంది టీచ్ అబ్జర్వర్ తయారు అవుతారన్నారు. ఎస్. రామకృష్ణుడు, కే. పుల్లన్న, , వై శ్రీనివాసులు, కే కృష్ణమాచారి, మాష్టర్ ట్రైనర్ లు గా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణలో మండల పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, నాగరాజు ఖాద్రి సాహెబ్, విజయ్ కుమార్, షేక్ రమీజా, కోటేశ్వరరావు, బి .అక్బర్ సాహెబ్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు రాగన్న, పాల్గొన్నారు.

# వృక్షాలకు రక్షణ కరవు..!

● చెవుటూరు లో ఆర్ అండ్ బి స్థలంలో ని 50 ఏళ్ల నాటి వేపచెట్టు కూల్చివేత ● వాల్టా యాక్ట్ ను తుంగలో తొక్కుతున్న కలప అక్రమార్కులు ● కలప ను మైలవరం టౌన్ లోని ఒక టింబర్ డిపో కి తరలించినట్లు సమాచారం ● చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి, అటవీ శాఖా అధికారులు ● గ్రామ ప్రజాప్రతినిధి పిర్యాదు చేసినా పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు ● ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ పిర్యాదు ను పక్కదారి పట్టిస్తున్న అధికారులు ● వేపచెట్టు నరికేసమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేత ● దీనిపై ఉన్నతాధికారులు స్పందించా లంటున్న గ్రామస్తులు





**చెట్లను మనం కాపాడితే అవి మనలను కాపాడతాయని మన పెద్దలవాక్కు.అందుకే 'వృక్షో రక్షతి రక్షితః' అని అన్నారు.అయితే కొంత మంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం వృక్షాలను అడ్డగోలుగా నరికివేయడమే కాకుండా ఆ కలపను కోత మిషన్ల కు, ఇటుక బట్టీలకు తరలించి సొమ్ము చేసుకుంటూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు.అయినా అటవీశాఖ అధికారులు పట్టించుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా జి.కొండూరు నుంచి మైలవరం వెళ్లే ఆర్ అండ్ బి స్థలాల్లో ఏళ్ల తరబడి పెరుగుతున్న వృక్షలను కొందరు తమ స్వార్థ ప్రయోజనాలకోసం కూకటవేళ్ళతో సహా పెకలిస్తున్నారు.**

**వివరాలలోకెళితే.........**

**జి.కొండూరు,జూలై 3 (వార్తాప్రభ) :**ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామంలో ఆర్ అండ్ బి స్థలంలో ఉన్న సుమారు 50 ఏళ్ల నాటి వేప వృక్షాన్ని ఈ నెల 2వ తేదీ మంగళవారం కొందరు తెల్లవారు జామున కూకట్ వేళ్లతో సహా పెకలించి వేశారు.ఏళ్ల తరబడి నీడనిస్తున్న వేప చెట్టును నరికివేయడాన్ని చూసి గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.వేపచెట్టు నరికిన విషయా న్ని తెలుసుకున్న ఆ గ్రామ ప్రథమ పౌరుడు ఆర్ అండ్ బి,మైలవరం అటవీ శాఖా అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.తెల్లవారు వేపచెట్టు నరికే సమయంలో లైన్ మన్ కరెంటు సరఫరా నిలిపివేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.ఇలా రోడ్డు పొడవున ఉన్న పెద్ద పెద్ద వృక్షాలను ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు నరక్కుంటూ పోతే పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు.వేప కలప ను మైలవరంలోని ఓ చర్చి పక్కన ఖాళీ స్థలంలో డంప్ చేసినట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత శాఖా ఉన్నతాధి కారులు స్పందించి ఆర్ అండ్ బి స్థలాల్లోని వృక్షాలను విచక్షణ రహితం గా నరికివేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అటవీ శాఖ అధికారులకు రిటన్ గా ఫిర్యాదు చేశాను - ఆర్ అండ్ బి ఏఈఈ హేమంత్**

చెవుటూరు గ్రామంలో వేపచెట్టు నరికిన విషయంపై మైలవరం అటవీ శాఖ అధికారులకు రిటన్ గా ఫిర్యాదు చేశానని, అయితే వారు ఆ ఫిర్యాదు తీసుకోకుండా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎఫ్ ఆర్ ఒ చెప్పడం జరిగిం జరిగింది.పోలీస్ స్టేషన్లో కూడా కంప్లైంట్ ఇవ్వనున్నట్లు ఏఈ హేమంత్ తెలిపారు

# బాలకృష్ణ-వెంకటేష్ మల్టీస్టారర్ ఖరారైనట్లే?



వార్తాప్రభ సినిమా..

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ కథానాయికలుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమా రాబోతోంది. ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ ను బాపట్ల జిల్లా శింగరకొండలోని ప్రసన్నాంజనేయస్వామివారి దేవాలయంలోని స్వామి పాదాల చెంత ఉంచి పూజించారు. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. సినిమాలో ఐశ్వర్య రాజేష్ వెంకీ భార్యగా, మీనాక్షి చౌదరి ఆయన ప్రియురాలిగా కనిపించబోతున్నారు. ఈనెల మూడోతేదీ నుంచి షూటింగ్ ప్రారంభించి నవంబరుకు పూర్తిచేస్తామని, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసే అవకాశం ఉందని దర్శకుడు అనిల్ రావిపూడి తెలిపారు.

**అరగంట సమయం యాక్షన్** ఈ సినిమా రెండో భాగంలో ఓ పవర్ ఫుల్ పాత్ర ఉందని అనిల్ చెప్పారు. మొదటి భాగం వరకు ఫన్ గా సాగుతూ వచ్చిన సినిమా రెండో భాగంలో ఈ పాత్ర ప్రవేశంతో అరగంట సమయం యాక్షన్ ఉంటుందని, ఆ పాత్రవల్ల థియేటర్ లో పూనకాలు వస్తాయని చెబుతున్నారు. ఈ పాత్రలో తాను నందమూరి బాలకృష్ణను మినహా ఎవరినీ ఊహించుకోలేకపోతున్నట్లు దర్శకుడు వెల్లడించారు. బాలయ్య ఓకే అంటే ఆయన చేత చేయించాలనే ఉద్దేశంలో అనిల్ ఉన్నారు.

**బాలయ్య ఒప్పుకుంటే..** గతంలో బాలయ్య, వెంకీ కాంబినేషన్ లో సినిమాలు తీయాలని చాలామంది నిర్మాతలు, దర్శకులు ప్రయత్నించారుకానీ ఎవరూ తీయలేకపోయారు. ఇద్దరు అగ్ర హీరోల రెమ్యునరేషన్ తోపాటు చిత్రం బడ్జెట్ ఎక్కువవుతుందనే ఉద్దేశంతో వెనకడుగు వేశారు. అయితే సరైన కథలు కూడా దొరకలేదు. ఇప్పుడు అనిల్ రావిపూడి బాలయ్య చేత చేయిస్తే బాలకృష్ణ-వెంకటేష్ కాంబినేషన్ లో వచ్చే చిత్రం ఇదే అవుతుందంటున్నారు. బాలయ్య, వెంకీ మధ్య కూడా మంచి స్నేహం ఉంది. అన్ స్టాపబుల్ షోకు వెంకీని కూడా బాలయ్య తీసుకొచ్చారు. మొదటి నుంచి వీరిద్దరి మధ్య ఉన్న స్నేహం వల్ల బాలయ్య ఆ పాత్ర చేయడానికి ఒప్పుకుంటారే యోచనలో దర్శకులు అనిల్ ఉన్నారు. ఆయన కోరిక తీరుతుందేమో చూడాలి మరి.

# మహేష్‌బాబు మూవీలో విలన్‌గా మలయాళ హీరో?



మహేష్‌బాబు, రాజమౌళి కాంబినేషన్ల తెరకెక్కనున్న ఎస్ఎస్ఎమ్29 చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే, ఈ సినిమాకు సంబంధించిన ఓ న్యూస్ తెగ వైరల్ అవుతోంది. మలయాళ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రంలో విలన్‌గా చేయబోతున్నారని టాలీవుడ్‌వర్గాల్లో టాక్. గ్లోబల్ రేంజ్?లో అడ్వెంచర్ యాక్షన్ డ్రామాగా ఎస్ఎస్ఎమ్‌బి29 చిత్రం ఉండనుంది. మహేశ్ బాబు - రాజమౌళి చిత్రంలో విలన్?గా మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నారనే విషయం ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా చేసిన సలార్‌లో పృథ్వీరాజ్ ఓ ప్రధాన పాత్ర చేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమాతో ఆయన పాన్ ఇండియా రేంజ్?లో పాపులర్ అయ్యారు. ఇక, ఇప్పుడు ఏకంగా రాజమౌళి సినిమాలోనే ఆఫర్ కొట్టేసాడని టీ టౌన్ వర్గాల్లో వినిపిస్తోన్న టాక్. అయితే, ఈ విషయంపై రాజమౌళి - పృథ్వీరాజ్ సుకుమారన్ మధ్య గత కొంతకాలంగా చర్చలు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికి ఈ విషయంపై ఓ క్లారిటీ రావటంతో ఇద్దరూ అంగీకరించారని టాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. అయితే, ఈ విషయంపై అటు మూవీ మేకర్స్ నుంచి కానీ మలయాళ హీరో నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటనా రాలేదు. ఎస్-ఎస్ఎంబీ29 చిత్రాన్ని సుమారు రూ.1000 కోట్ల బడ్జెట్?తో తెరకెక్కించాలని రాజమౌళి భావిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే కొన్ని అంతర్జాతీయ ప్రొడక్షన్ హౌస్?లతో కూడా ఆయన ఈ విషయంపై చర్చిస్తున్నారట. ఇక, ఈ సినిమాలో మహేశ్ బాబు సరికొత్త లుక్?లో కనిపిస్తారని తెలుస్తోంది. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్ర విభిన్నంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా 2025లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇక, పృథ్వీరాజ్ సుకుమారన్ డిమాండ్ ఇటీవల బాగా పెరిగింది. పృథ్వీ కేవలం మలయాళంలోనే కాకుండా ఇతర భాషల్లో కూడా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు.

# ఆరోగ్యవంతమైన సమాజం తోనే దేశాభివృద్ధి సాధ్యం -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూలై 3 (వార్తాప్రభ) :** బుధవారం స్టాప్ డయేరియాపై ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డయేరియా నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే రాముకు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ ఇందిరా దేవి మరియు వైద్యాధికారులు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం, అందువల్ల ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి ఏడాది వర్షాకాలం సీజన్ ముందు కాలువలలో కొత్తనీరు చెత్తాచెదారం కొట్టుకు వచ్చి నీటి కాలుష్యంతో డయేరియా ప్రబలే అవకాశం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా ప్రభుత్వం డయేరియా నివారణకు, తగిన అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రతిష్టాత్మకంగా స్టాప్ డయేరియా ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తుందన్నారు. అంగన్వాడీలు పీహెచ్సీలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రభుత్వం విద్య వైద్యంపై అధికంగా ఖర్చు చేస్తుంది, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు చేపట్టిన "స్టాప్ డయేరియా" క్యాంపెయిన్ ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు. కావున ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ.. డయేరియాని పారద్రోలాలని పిలుపునిచ్చారు.

# కల్కి సినిమా విలన్ మాదిరి.. గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని పీల్చి పిప్పి చేసింది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● విద్యాశాఖ అధికారులు.. ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,జూలై 3 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని తన కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు మరియు గుడివాడ నియోజకవర్గ పరిధిలోని.. మున్సిపల్.. జిల్లా పరిషత్.. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా విద్యాశాఖ అధికారులు నోట్ పుస్తకాలు అందజేసి ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సరిపడా టెక్స్ట్ బుక్స్ వచ్చాయని.. సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో.. ఉన్నవారినే సర్దుబాటు చేసి పాఠ్యాంశాలు బోధిస్తున్నామని డివైఈవో పద్మ రాణి ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తెలియజేశారు. అనంతరం పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య.. గత పదవ తరగతి పరీక్షల్లో సాధించిన ఉత్తీర్ణత శాతం.. పాఠశాలల్లోని సమస్యలను.. పాఠశాలల వారీగా ప్రధానోపాధ్యాయులను అడిగి ఎమ్మెల్యే రాము తెలుసుకున్నారు. నేడు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రధానోపాధ్యాయులకు ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117 జీవో ద్వారా విద్యార్థులకే కాక విద్యావ్యవస్థకు ఎంతో నష్టం జరుగుతుందని.. ప్రధానంగా ఎలిమెంటరీ విద్యావ్యవస్థ సర్వ నాశనం అవుతుందని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ ఎంఈఓలు విజయ్ కుమార్, బాలాజీ, నందివాడ మండల ఎంఈఓ లు డేవిడ్ రత్నరాజు, డి శ్రీనివాస్, గుడ్లవల్లేరు మండల ఎంఈఓలు జి గోపాలరావు, జగన్మోహనరావు, డిసిబి కార్యదర్శి షేక్ జాన్ సాహెబ్ ప్రభుత్వ.. మున్సిపల్.. జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పట్టిసీమ నీటితోనే కృష్ణా డెల్టా సస్యశ్యామలం

● సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



**గుడివాడ,జూలై 3 (వార్తాప్రభ) :** బుధవారం ఉదయం పట్టిసీమ నుంచి నీటి విడుదల సందర్భంగా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు అభినందనలు తెలిపిన రాష్ట్ర సాగునీటి సంఘాల సారథులు.. కృష్ణానది ఎగువ ప్రాంతం నుంచి సాగునీరు రాని పరిస్థితిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో ఏర్పాటుచేసిన పట్టిసీమ ద్వారానే కృష్ణాడెల్టా సస్యశ్యామలమైనదని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు కృష్ణా డెల్టా రైతుల నీటి అవసరాలను తీర్చేందుకు పశ్చిమగోదావరి జిల్లా పట్టిసీమ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ నుంచి బుధవారం ఉదయం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు పంపులను స్విచ్ ఆన్ చేసి గోదావరి జలాలను పోలవరం కుడి ప్రధాన కాలువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం తెల్లవారుజామున పట్టిసీమ పథకం నిర్విరామంగా కొనసాగాలని, నీటిని త్వరగా విడుదల చేసినందుకు డాక్టర్ నిమ్మల రామానాయుడు పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని తీసుకువెళ్ళి మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నేతృత్వంలో కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి), డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ గుండపనేని శ్రీనివాసరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కవులూరి రాజా చంద్రమౌళి తదితరులు అందచేసి, ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# కౌలు రైతు గుర్తింపు కార్డుకు యజమాని సంతకం నిబంధన ఎత్తి వేయాలి



**గుడివాడ,జూలై 3 (వార్తాప్రభ) :** కౌలు రైతు గుర్తింపు కార్డుకు యజమాని సంతకం నిబంధన ఎత్తి వేయాలని కోరుతూ.. స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము కి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగరావు, గుడివాడ మండల అధ్యక్ష కార్యదర్శులు గంట అక్కయ్య, లేళ్ల రాంబాబు, నాయకులు బి.వి. శ్రీనివాసరావు తదితరులు మెమోరాండం బుధవారం స్థానిక ఏలూరు రోడ్ లోని తెలుగుదేశం ఆఫీసు వద్ద మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# గుడివాడలో ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే



**గుడివాడ,జూలై 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి.శ్యాంబాబు, గుడివాడ దైవ సేవకుల ఆధ్వర్యంలో ఇండియన్ క్రిస్టియన్ డే రైల్ పేట బేతనియా ప్రార్థన మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ నేలపాటి సామ్యేలు, డాక్టర్. జి.ఎ.శేఖర్, పాస్టర్. యం.అనిల్ కుమార్, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై నెల 3వ తేది భారతీయ క్రైస్తవ దినోత్సవం 2021-2030 దశాబ్దాల వేడుకలను నిర్వహించుకోవచ్చని భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ సందర్భంగా సెయింట్ థామస్ బలిదానాన్ని ఆయన చేసిన సేవను గుర్తు చేస్తూ సెయింట్ థామస్ డే గా ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాస్టర్స్ యేహేజ్కేలు, బి.సునీల్ కుమార్, కె.ఎలీషా, స్టాన్లీ, ఎన్.హల్లెలూయ, సత్యం, పి.కరుణకర్, జి.నోవహు, సత్యం, విజయకుమార్, స్టీఫెన్, దానియేలు పలువురు దైవ సేవకులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కాలేజ్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం



**గుడివాడ,జూలై 3 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కాలేజ్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం. బుధవారం స్థానిక గౌరీశంకరపురం నందు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, విశ్వభారతి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఫౌండర్ పొట్లూరు శ్రీమన్నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మరియు శ్రీ విద్యా ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్. రాంబాబు ల చేతుల మీదుగా జరిగినది. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణ రెడ్డి మరియు అకాడమిక్ డైరెక్టర్ బిఈవిఎల్ నాయుడు మరియు ఆదిత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సిహెచ్ రవీంద్ర బాబు లు విద్యార్థులను ఉద్దేశిస్తూ డిగ్రీ పట్టాలతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడమే ధ్యేయంగా ఆదిత్య విద్యా సంస్థలు పని చేస్తాయని నిపుణులైన అధ్యాపకులచే సిఆర్‌టి ప్రోగ్రాం మొదటి రోజు నుంచి కల్పించి విద్యార్థులు 3వ సం. లోనికి అడుగుపెట్టేసరికి కంపెనీ ప్లేస్మెంట్స్ సాధించుటకు కూడా శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. ఈ సభను ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడ మరియు పరిసర ప్రాంతాల విద్యార్థుల కోసం మంచి విద్యాసంస్థను ప్రారంభించినందుకు అభినందిస్తూ తమ కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులకు విద్యా మరియు ఉద్యోగమే కాక మన దేశ సంస్కృతి మరియు గొప్పతనం కోసం విజ్ఞత క్రమశిక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో మంత్రి భరత్ కు, ఎమ్మెల్యే యార్లగడ్డ కు ఘనస్వాగతం



**హనుమాన్ జంక్షన్, జూలై 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కు, గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు కు హనుమాన్ జంక్షన్ లో జనసేన పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామి కవాడ పర్యటనకు వెళుతున్న ఇరువురుకి గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి స్వాగతం పలికారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188